

## ఎన్నికలకు ఓటర్

## జాబితాను సిద్ధం చేయాలి

■ ఓటర్ జాబితా పరిశీలకురాలు కె.నిర్మల

16లో...

నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 17, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు





# విద్యార్థులకు అల్పాహారం

- అమలుకు ప్రణాళిక రూపొందిస్తున్న అధికారులు
- ప్రభుత్వ నిర్ణయం హర్షణీయమంటున్న విద్యార్థులు
- పెరగనున్న విద్యార్థుల సంఖ్య, హాజరుశాతం

నడిగూడెం, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం దశలవారీ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. హాజరుశాతం, విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ తరహాలో తయారు చేయాలనే ధృడ సంకల్పంతో ఇప్పటికే ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి విద్యారంగ అభివృద్ధి పై దృష్టి సారించింది. మన ఊరి మన బడి పథకంతో పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించారు. పక్కా భవనాలతో పాటు అదనపు తరగతి గదుల నిర్మాణం చేశారు. దీంతో విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు కలిగి ఈ విద్యాసంవత్సరం విద్యార్థుల సంఖ్య కూడా పెరిగింది. అదే విధంగా రీడింగ్, రైటింగ్, నైపుణ్యాల పెంపునకు విద్యాశాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. దీంతో చదవడం, రాయడంలో సామర్థ్యాలు పెరిగాయి. కరోనా సమయంలో రాయడం, చదవడంలో వెనుకబడిన విద్యార్థులు ఇప్పుడిప్పుడే సామర్థ్యాలు మెరుగుపర్చుకుంటున్నారు.

2లో..

# రజాకార్ల దాడికి సాక్షిగా గుండ్రాంపల్లి

- నైజామోన్ని తరిమిన గడ్డ
- చైతన్యంగా పోరాటానికి కదలిన గ్రామాలు
- నేలకొరిగిన వందల మంది యోధులు



వివరాలు 9లో..

చిట్యాల రూరల్, ప్రభాతవార్త : కాల్మొక్తా బాంచన్ దొర అంటూ అంటూ ఆనాడు తెలంగాణ ప్రజల దయనీయ స్థితి, నాటి పరిస్థితుల్లో నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల ఆగడాలకు విసుగు చెందిన ప్రజలు సాయుధ పోరాటానికి పూనుకున్నారు.

గుండ్రాంపల్లిలోని అమరవీరుల స్మారక స్థూపం

## మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

-కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

16లో...



## భూతగాదాలతో వ్యక్తిపై దాడి

## మాల్ ప్రాక్టిస్ కేసులో టెట్ అభ్యర్థిని అరెస్ట్

## ప్రజా దర్బార్‌కు విశేష స్పందన: ప్రభుత్వ విప్

వివరాలు 16 పేజీలో...

# విద్యార్థులకు అల్పాహారం

మొదటి పేజీ తరువాయి

మరో అడుగు ముందుకు వేసి ప్రభుత్వం గత విద్యాసంవత్సరం తొలిమెట్టు కార్యక్రమం ప్రవేశపెట్టి అమలుచేసింది. ఈ విద్యాసంవత్సరం కూడా తొలిమెట్టు అమలు చేస్తూ తరగతి గదుల్లో విద్యార్థులకు సులభ పద్దతుల్లో పాఠాలు అర్థమయ్యే విధంగా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించి బోధిస్తున్నారు. తొలిమెట్టు కూడా సత్ఫలితాలు సాధిస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వం అమలు చేస్తుంది. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న బోజనంతో పాటు వారంలో మూడు రోజులు రాగిజావ కూడా అందిస్తున్నారు. ప్రతి సంవత్సరం పదవతరగతి విద్యార్థులకు డిసెంబర్, జనవరి మాసాల్లో ప్రత్యేక తరగతులు ప్రారంభిస్తారు. పాఠశాల సమయానికి ముందు గంటసేపు ముగిసిన అనతరం మరో గంటసేపు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ గత విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వమే అల్పాహారం అందిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమం, పాఠశాలల బలోపేతంలో భాగంగా ఒకటి నుంచి పదవ తరగతి విద్యార్థులకు నిత్యం ఉదయం అల్పాహారం అందించేందుకు నిర్ణయించింది. ముఖ్యమంత్రి బ్రేక్‌ఫాస్ట్ పథకంలో భాగంగా దసరా కానుకగా అక్టోబర్ 24 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి 10 వతరగతి విద్యార్థులకు అల్పాహారం అందించనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలు జారీ చేయడంతో విద్యాశాఖ ఉన్నతాధికారులు అమలుకు గాను ప్రణాళికను రూపొందించేందకు చర్యలు తీసుకుంటున్నారు. ఎంతో మంది విద్యార్థులు నిత్యం ఉదయం పాఠశాలలకు అల్పాహారం తినకుండానే హాజరవుతున్నారు. ఖాళీ కడుపులతో వస్తుండడంతో గుర్తించిన ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా సానుకూల నిర్ణయం తీసుకుంది. మధ్యాహ్న భోజనం రాగిజావ అందిస్తున్న ప్రభుత్వం అల్పాహారం అమలుకు నిర్ణయం తీసుకోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక నుంచి విద్యార్థులు ఒక రాత్రి భోజనం మాత్రమే ఇంటి వద్ద చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతో మంది పేద విద్యార్థులు చదువుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు ప్రయోజనం కల్గనుంది. తమిళనాడు ప్రభుత్వం కూడా ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో భాగంగా అల్పాహారం అందిస్తుంది. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం కూడా అమలుకు శ్రీకారం చుట్టింది. ఈ విద్యాసంవత్సరం ప్రారంభంలోనే సిఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రవేశపెడితే బాగుండేదని తల్లిదండ్రులు ఎస్ఎంసి సభ్యులు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల సంఖ్యతో పాటు హాజరుశాతం కూడా పెరిగేదని పేర్కొంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకే వెళ్తున్నారు. పరిస్థితుల దృష్ట్యా ఉదయాన్నే అల్పాహారం తీసకకోకుండా పాఠశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు స్వాగతిస్తున్నారు. భవిష్యత్‌లో కూడా మరిన్ని పథకాలను ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా విద్యారంగ అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు తీసకుంటుంది.

# చలో తుక్కుగూడా

## విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలి

## -కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్



భువనగిరి, ప్రభాతవార్త : నేడు మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో 10 లక్షల మంది జనంతో నిర్వహిస్తున్న విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని, భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంజాల రామాంజనేయులుగౌడ్ పిలుపునిచ్చారు. భువనగిరి పట్టణంలోని పార్టీ కార్యాలయం ఇందిరాభవన్‌లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ .. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ చేతులమీదుగా రాబోయే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేయబోయే పథకాలను కార్యక్రమాలు ఐదు గ్యారంటీ స్కీమ్‌లను విడుదల చేయనున్నామని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపుమేరకు భువనగిరి నియోజకవర్గం నుండి 500ల వాహనాలలో పెద్ద ఎత్తున కార్యకర్తలను ప్రజలను తరలిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్రె జహంగీర్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, బండారు ఆగమయగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, దర్గాయి హరిప్రసాద్, గోదా రాహూల్, తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన వర్గాల అభివృద్ధే కేసిఆర్ లక్ష్యం

-కమ్యూనిటీ హాల్‌ను ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

-మోత్కూరు, తిరుమలగిరి మున్సిపాలిటీల అభివృద్ధి నిధులు మంజూరు

-మరింత మెరుగైన రోడ్డు నిర్మాణం కోసం నిధులు వెచ్చిస్తాం

-తుంగతుర్తి శాసనసభ్యులు గాధరికిషోర్‌కుమార్



మోత్కూరు, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన కులాలకు, వెనుకబడిన వర్గాల వారికి అండగా ఉండి వారిని అభివృద్ధి చేయడమే కేసిఆర్ లక్ష్యం అని తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రారంబించారు. అనంతరం కమ్యూనిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఎస్సీ, ఎస్టీలు, బీసీలను అభివృద్ధి చేయడం టీఆర్ఎస్ లక్ష్యమని, అందులో భాగంగా ఎస్సీల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించామని, ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రూ.9.5లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఆయన ప్రారంభించారు. మోత్కూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.10కోట్లు నిధులు, తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.10కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. మంజూరైన నిధులతో మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకోవాలని సీసీ రోడ్లు నిర్మాణాలు, రోడ్డు వెడల్పు నిర్మాణము చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే రోడ్డు డివైడర్ పనులు పూర్తి చేశామని, మరింత మెరుగైన రోడ్డు నిర్మాణం కోసం నిధులు వెచ్చిస్తామని ఆయన అన్నారు. సమావేశానికి ముందు కళాకారులతో డప్పు మేళాలతో ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్‌కు ఘనస్వాగతం పలికారు. ర్యాలీతో కమ్యూనిటీ హాల్ వరకు వచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, వైస్ చైర్మన్ బొల్లపల్లి వెంకటయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ కొనతం యాకూబ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ జంగ శ్రీను, ఉద్యమ నాయకులు మర్రి అనిల్, మున్సిపల్ కౌన్సిలర్‌లు పురుగుల వెంకన్న, పట్టణ అధ్యక్షులు బీ.కళ్యాణ్‌చక్రవర్తి, మండల మహిళా నాయకురాలు దబేటి శైలజ ఆనందమ్మ, కట్ట ఇంద్రజ్యోతి కందుల విక్రాంత్, నల్ల ప్రభాకర్, బోడ శ్రీను, బోడ శ్రీరాములు, గుంటి దేవాక్రాంతిరెడ్డి, చేతరాశి వెంకన్న, గుంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## నేడు విశ్వకర్మ జయంతి సందర్భంగా భారీ బైక్ ర్యాలీ



భువనగిరి, ప్రభాతవార్త : నేడు విశ్వకర్మ భగవానుని జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం భువనగిరి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు నల్లగొండ రోడ్డులోని శ్రీశ్రీశ్రీ విరాట వీరపోతులూరి బ్రహ్మేంద్ర స్వామి ఆలయం నుండి ప్రారంభమయ్యే ర్యాలీ నల్లగొండ రోడ్డు మీదుగా స్టేషన్ రోడ్డు నుండి సాయిబాబా టెంపుల్ వరకు చేరుకుని తిరిగి స్వర్ణకార వీధి నుండి వినాయక చౌరసాన ఏరియా ఆసుపత్రి మీదుగా తాతానగర్‌లోని విశ్వకర్మ హాస్టల్ భవన్‌కు చేరుకుంటుందని వివరించారు. అక్కడ విశ్వకర్మ భగవానుని పూజ కార్యక్రమాల అనంతరం ముఖ్యులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. విశ్వకర్మ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విశ్వకర్మ జయంతి కార్యక్రమాన్ని, బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని నిర్వాహకులు కొండపర్తి బాలాచారి, దేవరకొండ నరసింహాచారి, వడ్లకొండ ఉపేంద్రచారి, కేమోజు అంజయ్యాచారి, సొల్లేటి గోవర్ధనాచారి, వెల్దుర్తి రఘునాథ్, వెంకటాచారి, ప్రతాప్‌చారి, దేవేంద్రచారి, బ్రహ్మాచారి, రాజేష్‌చారిలు పిలుపునిచ్చారు.

## ఐటిఐలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికేట్ ప్రధానం




భువనగిరి, ప్రభాతవార్త : సిద్దార్థ, శివసాయి ఐటీఐలలో విద్యను అభ్యసించి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు జిల్లా ఐటిఐల కన్వీనర్ ఆలేరు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ బీర్జా హరికృష్ణ సర్టిఫికేట్స్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ... యాదాద్రి భువనగిరి జిల్లాలోనే సిద్దార్థ శివసాయి ఐటిఐ విద్యార్థులు ఇటీవల ప్రభుత్వం నిర్వహించనటువంటి జేఎల్ఎం అర్హత పోటీలలో 70 మంది విద్యార్థులు సెలెక్ట్ కావడం చాలా గొప్ప విషయమని అన్నారు. జిల్లాలోని కళాశాలకు చెందిన విద్యార్థులు ఈ ఘనత సాధించలేదని పేర్కొన్నారు. అదే మాదిరిగా ఈ సంవత్సరం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు కూడా ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలు కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలలో సీనియర్‌ల మాదిరిగా ఉద్యోగ అవకాశాలు పొంది స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ శివసాయి, ఐటీఐల కరస్పాండెంట్స్ కట్టా మోహన్‌రెడ్డి, వారాల వైశాఖరెడ్డి, అధ్యాపకులు నాగరాజు, భాస్కర్, సుందర్, అనిల్, అరుణన, మౌనిక పాల్గొన్నారు.

## స్నేహితుడికి అండగా నిలిచిన తోటి స్నేహితులు



మోత్కూరు, ప్రభాతవార్త : ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుత్రిలో చికిత్స పొందుతున్న స్నేహితుడికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. మోత్కూరు ఉన్నత పాఠశాల 2002 -2003 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన స్నేహితుడు బోయిని హరీష్ కిడ్నీ సమస్యతో హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న తోటి ఉద్యోగులు తలకొంత వేసి రూ.55వేలు సేకరించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్నేహితుడు హరీష్‌ను శనివారం స్నేహితులంతా కలిసి పరామర్శించి రూ.55వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని, తామంతా అండగా ఉంటామని స్నేహితునికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు కూరెళ్ళ కృష్ణ, బోయిని వెంకటేష్, తేరాల కృష్ణ, పానుగంటి సంతోష్, ఓర్సు గోపాల్, అవిశెట్టి యాదగిరి, బిళ్ళకంటి శివశంకర్ కొల్లు పెద్ద రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి



మోత్కూరు, ప్రభాతవార్త : మోత్కూరు మండల స్థాయి పాఠశాలల క్రీడలను స్థానిక హై స్కూల్ ఆవరణలో నిర్వహించి ప్రతిభ కనపరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికు ఎంపిక చేశారు. జిల్లా క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ క్రీడలను ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్ ప్రారంభించి మాట్లాడారు. చదువుతో పాటు ఆటల్లో కూడా విద్యార్థులు రాణించాలని తద్వారా శారీరకంగా, మానసికంగా ఎదుగుతారని ఆయన అన్నారు. రెఫెరీలు ఎం.రామిరెడ్డి, సీ.హెచ్.యాదయ్య, రామాంజయ్య, ధనలక్ష్మి, జ్ఞానసుందరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో ముస్తాదారి ఏకగ్రీవ ఎన్నిక

చింతపల్లి,16,సెప్టెంబర్,(ప్రభాతవార్త):



చింతపల్లి మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన అల్వాల వెంకటయ్యను ముస్తాదారిగా ఆ గ్రామ గౌడసంఘం నాయకులు 118మంది ఏకగ్రీవంగా తీర్మానం చేసి గొల్లపల్లి ముస్తాదారి అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకటయ్య మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గౌడ సంఘం నాయకులకుకృతజ్ఞతలు తెలిపారు.ఉపాధ్యక్షుడు అనంతల శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అనంతుల వెంకటయ్యగౌడ్ ఆధ్వర్యంలో కుర్మేడ్ గేట్లో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి ,ఆయన ఆశయాలకోసం కృషి చేస్తానని అన్నారు.

## వాచ్ బుక్ చేస్తే ఆయిల్ వచ్చింది

చింతపల్లి,16,సెప్టెంబర్,(ప్రభాతవార్త):



చింతపల్లి మండలంలోని కుర్మేడు గ్రామంలో గండేటి నాగరాజు అనే వ్యక్తి ఆన్లైన్లో రిస్ట్వాచ్ బుక్ చేస్తే పార్శిల్లో వెయిట్లాస్ ఆయిల్ వచ్చింది.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం 5రోజుల క్రితం ఇన్స్టా గ్రామ్ ఆన్లైన్ ఈ కామర్స్ సైట్ ఫ్లిప్కార్ట్లో 1499 చెల్లించి రిస్ట్ వాచ్ బుక్ చేశాడు. శనివారం తీరా పార్సిల్ ఇంటికి వచ్చిన అనంతరం ఆనందంతో తెరిచి చూడగా వాచ్కు బదులుగా ఆయిల్ కనిపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకూ ఆన్లైన్ మోసాలు పెరిగిపోతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

## ప్రమాదాల నివారణ కోసం కానిస్టేబుల్ను ఏర్పాటు చేయాలని వినతి

చిట్యాల, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త



జాతీయ రహదారిపై పోలీస్ స్టేషన్ కూడలిలో ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ కానిస్టేబుల్ను ఏర్పాటు చేయాలని ప్రజలచే సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక ఎస్ఐ రవికి సీపీఎం నాయకులు అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, సిపిఎం నాయకులు శీలా రాజయ్య, రుద్రవరం పెద్దులు, జిట్టా సరోజ తదితరులు ఉన్నారు.

## బేబి సినిమాను రీ సెన్సార్ చేయాలి

చిట్యాల, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త



ఇటీవల విడుదలైన బేబి సినిమాను రీ సెన్సార్ చేయాలని మాజీ సెన్సార్బోర్డు సభ్యుడు వనమా వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సినిమాలో అసభ్య పదజాలం, శృంగార సన్నివేశాలతో పాటు యువతీ యువకులను డ్రగ్స్ వాడకం, ప్రేమ పేరుతో వంచించే సన్నివేశాలు ఉన్నాయని తద్వారా యువత తప్పుదోవ పట్టే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ సినిమాను మరోసారి సెన్సార్ చేసి అశ్లీల సన్ని వేశాలను తొలగించాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ సర్పంచుకు ఘన సత్కారం

బీబీనగర్, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా స్వచ్ఛా సర్వేక్షణ్ జాతీయ అవార్డును సర్పంచు బొక్క వసుమతి జైపాల్రెడ్డి అందుకోవడం తమ గ్రామానికి గర్వకారణమని ఆ గ్రామ ప్రజలు అభినందించారు. శనివారం గ్రామ పంచాయతీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సర్పంచు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులున్నారు.

## అర్హులందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

చిట్యాల, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త



అక్టోబర్ 1 వరకు 18 సంవత్సరాలు నిండనున్న వారందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అబ్జర్వర్ నిర్మల అన్నారు. శనివారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న బిఎల్వో శిబిరాన్ని సందర్శించారు. ఫారం - 6, 7, 8 దరఖాస్తులను పరిశీలించారు. ఓటర్లకు అందుబాటులో ఉండాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి. దశరథ, ఎస్ఐ రవి, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన రాచకొండ సిపి చౌహాన్

బీబీనగర్, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్ల కోసం శనివారం ఏర్పాట్లను రాచకొండ సిపి చౌహాన్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జనం రోజు తీసుకోవాల్సి న ఏర్పాట్లు, భద్రత తదిత విషయాలను ఆర్డిఓ అమరేందర్తో కలిసి పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యుగేందర్, తహశీల్దార్ శ్రీధర్ తదితరులున్నారు.

## దివీస్ మట్టి గణపతుల పంపిణీ

చౌటుప్పల్, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త



రానున్న వినాయక చవితి వేడుకల్లో మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించవజేసి పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలని దివీస్ జిఎం పెండ్యాల సుధాకర్రావు అన్నారు. అంకిరెడ్డిగూడెం, దివీస్ పరిశ్రమలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచు ముద్దం సుమిత్ర, వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, సీనియర్ మేనేజర్ సిహెచ్.వీరయ్య, శివప్రసాద్, వల్లూరి వెంకటరాజు తదితరులున్నారు.

## డిండి నూతన తహశీల్దార్గా తిరుపతయ్య

డిండి, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త



డిండి మండల నూతన తహశీల్దార్గా ఎన్.తిరుపతయ్య శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పూర్తిస్థాయిలో తహశీల్దార్ లేకపోవ డంతో నాయబ్ తహశీల్దార్గా పని చేస్తున్న కుందేటి చంద్రశేఖర్కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. ఈమేరకు నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం లో తహశీల్దార్గా విధులు నిర్వ హిస్తున్న ఎన్.తిరుపతయ్యను నల్లగొండ జిల్లా డిండికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడంతో శనివారం ఆయన తహశీల్దార్గా పదవి బాధ్యతలు చేపట్టారు. తిరిగి నాయబ్ తహశీల్దార్గా చంద్రశేఖర్ బాధ్యతలు చేపట్టారు.

## గాలి గోపురం పున నిర్మాణంకు విరాళం

బీబీనగర్, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మూల విరాట్ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో రాజ గోపురం విమాన గోపురం పున నిర్మాణాల కోసం లచ్చమ్మగూడెంకు చెందిన గోశిక యాదయ్య, విజయలక్ష్మీ, వెన్నెల, తేజస్విని కుటుంబ సభ్ యులు సమకూర్చిన రూ.51,250ల విరాళాన్ని శనివారం ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. అదే విధంగా హైద్రాబాద్ వాస్తవ్యులు చింత మహేశ్వర్-ఉషశ్రీ, హరిణీఈ, విశ్వంత్కుమార్, శుభశ్రీలు సమకూర్చిన రూ.52,250ల విరాళాలను ఆలయ కమిటీ చైర్మన్ రాచమల్ల లక్ష్మీ పద్మావతి శ్రీనివాస్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తలు బచ్చు అశోక్కుమార్గుప్తా, డబ్బీకార్ రాజేశ్వర్, యాకరి యాదగిరి, ఆలయ అర్చకులు సముద్రాల శ్రీనాధచార్యులు, కో-ఆప్షన్ సభ్యులు చింతల రఘుపతి, తమ్మలి ఇస్తారి, సిలువేరు భానుప్రసాద్, మెరుగు అంజయ్య, బూరుగుపల్లి భిక్షపతి, మెరుగు లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి : బిజెపి

సంస్థాన్నారాయణపురం, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త

సంస్థాన్నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో గత రెండు రోజులుగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టడం లేదని బిజెపి నాయకులు ఆరోపించారు. శనివారం బిజెపి నాయకులు పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మధ్యాహ్న భోజనం అందకపోడం తదితర విషయాలను తెలుసుకుని ప్రధానోపాధ్యాయులతో సమావేశం అయ్యారు. ఏజెన్సీ నిర్వాహకులు సమ్మెలో ఉండటంతో భోజనం పెట్టడం లేదని తెలుసుకుని వెంటనే వారి సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు బండమీది కిరణ్, రాజు, కొలను నరేష్, దేప రవీందర్రెడ్డి, బొమ్మకంటి మహేష్ తదితరులున్నారు.

## గడ్డం తిరుపతి రెడ్డికి ఘన నివాళులు

చందుర్తి, (ప్రభాతవార్త.



ప్రముఖ స్వతంత్ర సమర యోధులు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు గడ్డం తిరుపతి రెడ్డికి సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ఘన నివాళి అర్పించారు. చందుర్తి మండలం బంపల్లి గ్రామంలో గడ్డం తిరుపతి రెడ్డి స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాబు, నాయకులు మల్యాల నర్సయ్య, కుమ్మరి చిరంజీవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలి

*నడిగూడెం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*



ఈ నెల 18 నుంచి జరిగే పార్లమెంట్ అత్యవసర సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి ఆమెదించాలని జిల్లా పరిషత్ సాంఘీక సంక్షేమ స్థాయి సంఘాల చైర్‌పర్సన్, నడిగూడెం జడ్‌పిటిసి బాణాల కవిత నాగరాజు కోరారు. బిల్లును ప్రవేశపెట్టి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. మహిళా సాధికారికతకై మహిళా బిల్లును ప్రవేశపెట్టి మహిళల అభ్యున్నతికి తోడ్పడాలన్నారు. ఈ బిల్లు విషయంలో ముఖ్య మంత్రి కెసిఆర్ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కావాలని భారతజాగృతి అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఉద్యమం నిర్వహిస్తున్నందున పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలని ఆమె కోరారు.

## ఎరువులు విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదు

*కోదాడరూరల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:*



పట్టణంలోని ఎరువులు విత్తనాల అమ్మే దుకాణాలను కోదాడ మండలం వ్యవసాయ అధికారి పాలెం రజని శనివారం తనికీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె ఈ పాస్ యంత్రం ద్వారానే ఎరువులను విక్రయించాలని, జాప్యం లేకుండా నిల్వలు ఈ పాస్ యంత్రంలో క్లియర్ చేయవలసినదిగా ఆదేశించడం జరిగింది. రైతులకుక అందుబాటులో ఎరువులను ఉంచవలసినదిగా, ఎరువులు అధిక ధరలకు విక్రయించినట్లయితే చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతందని డీలర్లను హెచ్చరించారు.

## పార్లమెంట్‌లో మహిళా, బిసి బిల్లును ప్రవేశ పెట్టాలి

**మీడియా సమావేశంలో బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మి నర్సింహా రావు**

వేములవాడ, ప్రభాతవార్త.



కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ పార్లమెంట్ సెషన్‌లో మహిళా బిల్లు, బిసి బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదించాలని వేములవాడ బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మినరసింహా రావు డిమాండ్ చేశారు. వేములవాడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ మహిళా బిల్లు కోసం పోరాటం చేస్తున్న ఇప్పటి వరకు బిల్లును ఆమోదించకపోవడం సిగ్గు చేటుగా ఉందని అన్నారు. మహిళల సంక్షేమాన్ని, అభ్యున్నతికి బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న కృషి, పోరాటం వెలకట్టలేనిదన్నారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం పార్లమెంట్‌లో జరిగే సమావేశాల్లోనైనాబ బిల్లులను ప్రవేశ పెట్టకపోతే మహిళలపై బిజెపికి చిత్తశుద్ధి లేనట్లే అన్నారు. మహిళలకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని, పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టే వరకు పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ అరుణ, మాజీ జడ్పి చైర్ పర్సన్ తీగల రవీందర్ గౌడ్, మున్సిపల్ కౌన్సెలర్లు గూడూరి లక్ష్మి మధు, ఇప్పపూల అజయ్, నిమ్మశెట్టి విజయ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజన్న 18 రోజుల నుంచి ఆదాయం కోటి 66లక్షల 95వేలు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి 18 రోజుల నుంచి ఆదాయం ఒక కోటి 66లక్షల 95వేల 74 రూపాయల నగదు, 330.5 మిల్లీ గ్రాముల బంగారం, 13 కిలోల 100 గ్రాముల వెండి సమకూరిందని ఆలయ ఈవో క్రిష్ణ ప్రసాద్ తెలిపారు. శనివారం నిర్వహించిన హుండీ కౌంటింగ్‌లో కరీంనగర్ ఎసి చంద్రశేఖర్, వేములవాడ రాజన్న ఆలయ ఉద్యోగులతోపాటు పలు స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ యోజన పథకంతో కుల వృత్తులకు చేయూత

వేములవాడ, ప్రభాతవార్త.



నరేంద్ర మోడీ తెస్తున్న విశ్వ కర్మ యోజన పథకంతో చేయి కులవృత్తుల వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకటేష్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి శనివారం పూలమాల వేసి, నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వ కర్మ యోజన పథకంతో భారత దేశ ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయం, చేతి వృత్తులు, కుల వృత్తుల వారికి నైపుణ్య శిక్షణతోపాటు ఉచిత ఆర్థిక సహాయాన్ని అందించనుందని అన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర భారత్‌లో గత పాలకులు కుల, చేతి వృత్తుల వారిని విస్మరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు సంతోష్ బాబు, నాయకులు ముప్పిడి శ్రీనివాస్, అన్నారం శ్రీనివాస్ తదితరులున్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులను భర్తీ చేయాలి

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రాథమిక పాఠశాలలో ఖాళీగా ఉన్న పది వేల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులను బదిలీ లలో భర్తీ చేయాలని ఎస్‌జిటియు జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి అన్నారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి మాట్లాడుతూ సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పాఠశాలల్లో ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయులు, అలాగే ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని బోధనేతల అంశాలను బోధించేందుకు ఒక టీచర్ (పిఈటి)ని కేటా యించాలని, అలాగే అసెంబ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా పది వేల ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులను పోస్టులను ఈ బదిలీలలోనే పదోన్నతులతో నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల ప్రధానోపాధ్యాయులు బోయినపల్లి తిరుపతి, విక్కుర్తి లక్ష్మినారాయణ, ఎడ్లకిషన్, శ్రీనివాస్ రెడ్డి, ముల్కుల శ్రీనివాస్, శ్రీనివాస చారి, కంటె మల్లయ్య, రమేష్, ముఖేష్, సంజీవ్, చంద్రకళ, రవి, మమత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.




## గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలను పాటించాలన్నారు

*కోదాడరూరల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:*

వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాలు పెట్టదలచిన వారు పోలీస్ వారి నిబంధనలు ఖచ్చితంగా పాటించవలసి ఉంటుందని సీఐ రాము శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మట్టి విగ్రహాలు ప్రతిష్టించవలయును, మైక్ పర్మిషన్ తీసుకోవాలని, పబ్లిక్ రవాణాకు ఎటువంటి ఆటంకం కలగకూడదు, విగ్రహాల వద్ద ఎటువంటి మత్తు పద్దార్ధాలు సేవించరాదు, శాంతి సామరశ్యాలతో ఉత్సవం నిర్వహించుకోలి, మండపాలు పబ్లిక్ స్థలంలో ఏర్పాటు చేస్తే సంబంధిత అదికారుల అనుమతి తీసుకోవాలని, ఇతరులను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చెయ్యరాదని, నిర్ణిత సమయంలో అంటే రాత్రి 9 గంటల తరువాత మైక్‌లు బంద్ చెయ్యాలని, డీజే, బాణాసంచాలకు ఎటువంటి అనుమతి లేదని, మండపాల నిర్వాహకులు సంబంధిత పోలీస్ స్టేషన్ నందు అనుమతి తీసుకోవాలని, నిమజ్జనం యొక్క తేదీ, సమయం, స్థలం, వాహనం మందుగానే స్టేషన్ నందు తెలియజేయాలని, బలవంతంగా మాముళ్ల వసూలు చేయరాదని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## చౌకధరల దుకాణంప్రారంభం

*నడిగూడెం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన నడిగూడెంలో 4వ నెంబర్ చౌకధరల దుకాణంను శనివారం తహశీల్దార్ నాగేశ్వర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దుకాణం పరిదిలో 690 రేషన్‌కార్డులు ఉండగా 104 క్వింటాళ్ల 60 కేజీల బియ్యం ప్రతి నెలా కేటాయిస్తున్నట్లు తెలిపారు. సబ్సిడిపై ఇచ్చే బియ్యాన్ని తెల్లరేషన్ కార్డు కలిగిన వారు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గడ్డం నాగలక్ష్మిమల్లేష్‌యాదవ్, మండల రేషన్‌డీలర్ల సంఘం అధ్యక్షుడు వరికల రమేష్, మాధవి, బిఆర్ఎస్ నాయకులు చంద్రయ్య, సుధాకర్, బొల్లం శ్రీను,జలీల్, పుల్లయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.5 వేల ఆర్థికసహాయం

*నడిగూడెం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*

మండలంలోని చెన్నకేశవాపురం గ్రామానికి చెందిన శివరాత్రి వీరస్వామి అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారం రామచంద్రాపురం పిఎసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్ ఆర్థికసహాయం అందజేశారు. మృతుని భార్య వెంకటమ్మకు రూ.5 వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## విజయభేరి సభకు తరలండి

*నడిగూడెం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*

ఈ నెల 17న హైద్రాబాద్‌లో నిర్వహించే కాంగ్రెస్ విజయభేరి సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుపూరి వెంకట్‌రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ గుండు శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు మండలంలో ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న ఈ సభకు కార్యకర్తలు భారీగా తరలిరావలన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, కాంగ్రెస్ అగ్ర నాయకులు హాజరవుతున్నారన్నారు. డిక్లరేషన్‌లో భాగంగా ఐదుప్రధాన అంశాలను సోనియాగాంధీ విజయభేరి సభ ద్వారా ప్రకటించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల శంఖరావాన్ని పూరిస్తున్నందున విజయభేరి సభను భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

**... రుణమాఫీపై రైతులు ఆందోళన చెందవద్దు**

**.. మండల వ్యవసాయాధికారి రామకృష్ణ**





**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**

ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో పత్తి,వరి పంటలకు సోకే తెగుళ్లు సోకే అవకాశం ఉన్నందున పంటల రక్షణకు వ్యవసాయాధికారుల సూచనలు,సలహాలు పాటించాలని మండల వ్యవసాయాధికారి రామకృష్ణ అన్నారు. శనివారం కాగజ్‌నగర్ మండలంలోని గన్నారం, అనుకోడ గ్రామాలలో పర్యటించి క్షేత్రస్థాయిలో రైతులను తీసుకెళ్లి తెగుళ్లకు వాడే మందుల గురించి వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో సుడిదోమ ఉన్నప్పుడు ఎసిఫేట్ 75 ఎస్.పి 1.5 గ్రా॥ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు.పురుగు మందులు పిచికారి చేసే ముందు పోలంలో నీటిని తగ్గించి,పాయలు తీసి మొక్కల మొదళ్లపై పడేటట్లు పిచికారి చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు. రైతులు వరిలో యూరియాను మోతాదుకు మించి వాడకూడదని,అధిక యూరియా వాడటం వల్ల చీడపీడలు ఎక్కువగా రావడానికి అస్కారం ఉందన్నారు. వరిలో పిలకలు లేదా దుబ్బచేసే దశంలో కాండం తొలిచే పురుగు గమనించినట్లయితే కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.పి 2గ్రా॥ లేదా క్లోరాంత్రనిలిప్రోల్ 18.5 (ఎస్.పి)0.3 ఎంఎల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అదే విధంగా పత్తి పంటలో పచ్చదోమ, పేనుబంక మొదలైన రసం పీల్చేపురుగులు నివారణకు ఎసిఫిట్50శాతం ఇమిడాక్లోప్రిడ్1.8 ఎస్.పి మందును 2 గ్రా॥ లీటలు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు.

**రుణమాఫీపై రైతులు ఆందోళన చెందవద్దు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసింది. కొంత మంది రైతులకు ఇప్పటి వరకు రుణమాఫీ రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని రుణమాఫీ కాని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయాధికారి రామకృష్ణ అన్నారు. శనివారం తెలంగాణ గ్రామీణ బ్యాంకుకు రైతులను తీసుకెళ్లి బ్యాంకు మేనేజర్ ద్వారా రుణమాఫీ విషయంలో రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. రుణమాఫీపై ఎలాంటి సందేహాలు ఉన్న మండల వ్యవసాయాశాఖ కార్యాలయానికి వచ్చి సంప్రదించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శైలేష్, రైతులు పాల్గొన్నారు.

# ఈస్‌గాం గ్రామపంచాయతీకి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డులకు జిల్లా నుండి 15 గ్రామ పంచాయతీలు ఎంపికయ్యాయి. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలు అందించిన గ్రామ పంచాయతీలకు సంబంధించిన కార్యదర్శులు, సర్పంచ్‌లకు జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి,ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కులు అవార్డులు ప్రధానం చేశారు. అవార్డు ఎంపిక సందర్భంగా



స్వచ్ఛ సర్వేక్షణ్ జిల్లా స్థాయి అవార్డుకు కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం గ్రామ పంచాయతీ ఎంపికైంది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ బొట్లకుంట మల్లేష్, పంచాయతీ కార్యదర్శి సుమలతలను శాలువాతో సన్మానించి అవార్డు అందజేశారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎంపీడీఓ గౌరీశంకర్ ఉన్నారు.

# మారుమూల ప్రాంతాల అభివృద్ధే బీఆర్ఎస్ విధానం

**.. ఎమ్మెల్యే ఆత్రం సక్కు**

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**



సీఎం కేసిఆర్ నాయకత్వంలోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గాదిగూడ మండలంలోని అర్జుని, పిప్రి గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామ ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండలాలకు బీటి రోడ్లు, వంతెనలు సీసీ రోడ్లు, కమ్యూనిటి షెడ్డులు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకుగాను ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టితో గెలిపించాలని, ఆసిఫాబాద్ నియోజకవర్గంనకు సీఎం కేసిఆర్ అత్యధిక నిధులు మంజూరు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# ఉత్తమ ప్రతిభ కనబర్చిన సీఐకి ప్రశంసా పత్రం అందజేత

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :**

జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ పరిష్కారానికి కృషిచేసి ఉత్తమ ప్రతిభ కనబర్చిన పట్టణ సీఐ బుద్దేస్వామి శనివారం కుమ్రం భీం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్లాన్‌ఆఫ్ యాక్షన్‌తో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ప్రతీ కేసులో క్వాలిటి ఇన్వెస్ట్‌గేషన్ పూర్తి పారదర్శకంగా చేయాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ఉంటూ సమస్యను పరిష్కరించాలని అన్నారు. లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్‌తో పాటు పలువురు సీఐలు, పోలీసు అధికారులు ఉన్నారు.



# పాఠశాల విద్యార్థులతో మట్టి గణపతిల తయారి

**పెంచికల్‌పేట్, ప్రభాతవార్త :**



పెంచికల్‌పేట్ జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం వినాయక చవితి సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో మట్టి గణపతి తయారు చేసి విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు భానుప్రకాష్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని చేయని విధంగా గణపతులను తయారు చేసిన విద్యార్థులను అభినందిస్తూ పర్యావరణ ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. చాలాబాగా తయారు చేసిన విద్యార్థులు అంజన్న, సుప్రియలకు బహుమతులు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగేష్, కళావతి, శ్రీధర్, భారతరత్న, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను పూజించాలి

**...జడ్పీఎస్ఎస్ చింతగూడ ప్రాఠశాల ప్రధానోపాధ్యాయు సుధాకర్**

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**



గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజలంతా మట్టి వినాయకులను పూజించాలని జడ్పిఎస్ఎస్ చింతగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సుధాకర్ కోరారు. శనివారం గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పాఠశాలలోని 6 నుండి 10వ తరగతి విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సుధాకర్ మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడు కోవచ్చని మట్టితో తయారు చేసిన గణేష్ విగ్రహాలను ప్రతిష్టించాలని విద్యార్థులు ప్రతీ ఒక్కరికి సందేశం అందించడం కోసం మట్టి వినాయకులను తయారు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు కె. సుధాకర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గులాబ్ రావు, సంపత్‌కుమార్, పీడీ సాంబశివరావు, ప్రదీప్,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్‌లో స్వచ్ఛభారత్‌పై అవగాహన ర్యాలీ

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :**




స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సంరద్భంగా పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి నుండి ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి గోన సంచితో తయారు చేసిన బ్యాగులను వినియోగించి ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని అన్నారు. ఇంటికి వచ్చే పారిశుధ్య కార్మికులకు తడి, పొడి చెత్తను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషన్ ఎస్.అంజయ్య, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# దేవరకొండ నియోజకవర్గంలో కొనసాగుతున్న వలసలు

### ...ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరికలు

### ..ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*దేవరకొండ,16,సెప్టెంబర్,ప్రభాతవార్త:*

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నారని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ మండలం తాటికోల్ గ్రామానికి చెందిన 100మంది ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి ఆయన గులాబి కండువాలు కప్పి తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ జెండా ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించాలని,వారిని చైతన్య పరచాలని పార్టీ శ్రేణులను కోరారు.ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో ప్రతి గ్రామం ఆదర్శంగా మారిందన్నారు.అనేక సవాళ్లను అదిగమించి రాష్ట్రాన్ని



అభివృద్ధిలో నడిపేందుకు సిఎం కెసిఆర్ అవిరామ కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, పల్సకోటం గౌడ్, గౌని సత్యనారాయణ, ఎరుకలి లక్ష్మినారాయణ, జానకి రామారావు, జూలూరి రమేష్, సామల దశరథ,తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రను వక్రీకరిస్తే కాలగర్భంలో కలిసిపోతారు

### సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*

నిజాం నిరంకుశ పోరాటానికి వ్యతిరేకంగా పోరాడింది కమ్యునిస్టులని చరిత్రను వక్రకరిస్తే కాలగర్భంలో కలిసిపోతారని ఆయన అన్నారు.శనివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులని, కమ్యూనిస్టులు చేసిన పోరాటాలను వ్యతిరేకించి వక్రీకరిస్తే పార్టీలు కాలగర్భంలో కలిసిపోతాయని అన్నారు.సాయుధ పోరాటంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా పోరాటం ఎనలేనిదని ఈ జిల్లా దేశంలోనే పేరుగాంచినదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ప్రతి ఏటా తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలు అధికారికంగా నిర్వహించాలని అన్నారు.సాయుధ పోరాటంలో అమరులైన కమ్యూనిస్టులని మరిచిపోవద్దని అన్నారు.వార్షికోత్సవాల సందర్భంగా ఈ నెల 17న మండల వ్యాప్తంగా



గ్రామ గ్రామాన తిరిగి ప్రజలకు వివరిస్తూ మండల కేంద్రంలో ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి , మాజి మండల కార్యదర్శి గాలి నర్సింహ్మా, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, కేవీపిఎస్ జిల్లా కమిటి సభ్యులు దండు రవి తదితరులు పాల్గొన్నారు.

# వై ఆర్ కె రెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శం

### - మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి

*నల్లగొండటౌన్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*

ఆర్టీసి కార్మికునిగా జీవితం ప్రారంభించి కార్మిక నాయకుడిగా ఎదిగిన కామ్రేడ్ వై ఆర్ కె.రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కంకణ బద్దులు కావాలని సిపిఎం రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగి, సిఐటియు మాజీ జిల్లా కోశాధికారి వై.ఆర్.కె.రెడ్డి సంతాపసభ వసుంధర కాలనీలో జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన నర సింహారెడ్డి మాట్లాడుతూ ఆర్టీసిలో ఉద్యోగం చేస్తూనే పేదల హక్కుల కోసం కార్మికుల వేతనాల పెంపు ఇతర సౌకర్యాల కోసం అనేక పోరాటాలు నిర్మించిన నాయకుడని కొనియాడారు. ఆర్టీసిలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ వ్యవస్థాపకులుగా ఉంటూ జిల్లావ్యాప్తంగా అన్ని డిపోలలో పని చేస్తున్న కార్మికులను ఏకం చేశారని అన్నారు. వారి ఆశయ సాధన కోసం వారి పోరాట స్ఫూర్తితో నేటి యువ



తరం ప్రజా సమస్యలపై పని చేయాలని పిలుపునిచ్చారు. సంతాపసభ ప్రారంభానికి ముందు కవి, గాయకుడు అంబటి వెంకన్న రచించిన కామ్రేడ్ వైఆర్‌కె.రెడ్డి పోరాటాల పాటల సిడిని నంద్యాల నరసింహారెడ్డి ఆవిష్క రించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఎండి.సలీం అధ్యక్షతన జరిగిన ఈ సంతాపసభలో జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పుచ్చకాయల నర్సిరెడ్డి, ఊట్కూరి మధు సూదన్‌రెడ్డి, ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగులు పిఎల్.రెడ్డి, స్టాఫ్ అండ్ వర్కర్స్ పెడరేషన్ అధ్యక్షులు కందుల నరసింహ, సిపిఎం పట్టణ కమిటి సభ్యులు మధు సూదన్‌రెడ్డి, ఊర్మిల, భీమార్జున్‌రెడ్డి, వారి కుమారులు యానాల ప్రభాకర్‌రెడ్డి, యానాల కరుణాకర్‌రెడ్డి, కూతురు మమత, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గౌడ సమస్యల దిశగా పోరాడుతా

### ...గౌని రవి గౌడ్

*చింతపల్లి,16,సెప్టెంబర్,ప్రభాతవార్త:*

చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో కల్లుగీత పారిశ్రామిక సంఘం ఎన్నికలు హోరాహోరిగా జరుగగా, 19మంది ఎన్నికల బరిలో ఉండగా ఒక్క వర్గానికి చెందినవారే విజయం సాధించారు. గౌని రవిగౌడ్ 78 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా, ఆయనను ముస్తార్‌దారి అధ్యక్షుడిగా ఎన్నికల అధికారి షణ్ముఖాచారి శనివారం ప్రకటించారు. అనంతరం కమిటి సభ్యులు అందరూ కలపి ఉపాధ్యక్షుడుగా గజ్జ పర్వతాలును , కార్యదర్శిగా అల్వాల శ్రీకాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటి సభ్యులుగా బుర్రి యాదయ్య, గౌని రాములు, గజ్జ ఆనంద్‌ను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌని రవి మాట్లాడుతూ ఓట్లు వేసి తనను ఎన్నుకున్నందుకు గౌడ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.గౌడ సంఘం సమస్యలు పరిష్కరించడంలో ముందుండి పోరాడుతానని హామి ఇచ్చారు. ఈసందర్భంగా కల్లుగీత పారిశ్రామిక సంఘం సభ్యులను అధ్యక్ష కార్యదర్శులను, మండలాధ్యక్షుడు అనంతల వెంకటయ్య గౌడ్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పందుల యాదయ్యగౌడ్, అనంతల పెద్ద జంగయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

# అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

*కట్టంగూర్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*



భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచారి విముక్తి కోసం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన కామ్రేడ్ పసునూరి వెంకట్‌రెడ్డి, ముసుగు వెంకట్‌రెడ్డిల స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం చెరువున్నారంలో రజాకార్ల చేతుల్లో చంపబడ్డ పసునూరి వెంకట్‌రెడ్డి, ముసుగు వెంకట్‌రెడ్డి స్థూపాల వద్ద సిపిఎం ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు చిలుమల రామస్వామి, కక్కిరేణి రామస్వామి. గడగోజు రవీంద్రచారి,శాఖ కార్యదర్శులు చిలుమల కృష్ణయ్య,గంట వెంకన్న, పొన్న అంజయ్య, నంద్యాల రాంరెడ్డి ,గద్దపాటి దశరథ, గద్దపాటి సుధాకర్, పొన్న శ్రీనివాస్,గంట మల్లేష్, సూరారపు శేఖర్,పొన్న సురేష్,నిమ్మలగోటి రాములు,శ్రీను నరసింహ, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన పూర్తిచేయాలి: జడ్పీటిసి

*కట్టంగూర్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*



గ్రామాల్లో నిర్మించే డ్రైనేజి, సిసి రోడ్డు పనులను త్వరితగతిన, నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని జడ్పీటిసి తరాల బలరామ్ సూచించారు. శనివారం మండలంలోని ముత్యాలమ్మగూడెంలో నిర్మిస్తున్న మురుగుకాల్వల నిర్మాణాన్ని పరిశీలించారు.ఈసందర్భంగా సంబంధిత కాంట్రాక్టర్లకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక కోలాటం

### ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*దేవరకొండ,16,సెప్టెంబర్,ప్రభాతవార్త:*



తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక కోలాటం అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం దేవరకొండ మండలం తెలుగుపల్లి గ్రామంలో కోలాటం నేర్చుకున్న మహిళలకు చీరల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కళలను వెలికి తీయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, మండల కార్యదర్శి చాట్ల రాములు,బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, మైనంపల్లి ప్రవీణ్, దగ్గు లింగమయ్య, ఏకుల పర్వతాలు, బయ్య పెద్దయ్య, ఏశామోని లింగయ్య, బొడ్డుపల్ల అనిల్, ఇమ్మారసు గిరి, కడ్ల గిరి,వినోద్, దగ్గు రాములు,వెంటేష్, ఆంజనేయులు, వేముల వెంకటయ్య, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వైద్యశాలను ఏరియా ఆసుపత్రిగా మార్చాలి

**చిట్యాల, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

చిట్యాల ప్రాథమిక వైద్యశాలను ఏరియా ఆసుపత్రిగా మార్చి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలోని మేకల లింగయ్య స్మారక భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి బడ్జెట్ కేటా యింపులు చేసినప్పుడే అభివృద్ధి చెందినట్లు అన్నారు. మున్సిపాలిటీ, పట్టణ కేంద్రమైన చిట్యాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, గతంలో తాను ఎమ్మెల్సీ గా ఉన్నప్పుడే కళాశాలను మంజూరు చేయించి స్థలం కేటా యింపులు చేసినా ఫలితం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పట ికైనా నార్కెట్‌పల్లితో పాటు చిట్యాలలో కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉపయోగమయ్యే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న చిట్యాల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాల్సిన భాధ్యత ప్రజల చేత



ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా తాత్కాలికంగా పోలీసులను ఏర్పాటు చేయడం సంతోష దాయకమని అది నిరంతరం కొనసాగే విధంగా సంబంధిత అధికారులు, పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, జిట్ట సరోజ, మండల నాయకులు నారబోయిన శ్రీనివాస్, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.




## తుక్కుగుడ బహిరంగ సభకు భారీగా తరలింపు

**నకిరేకల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :**




హైదరాబాద్‌లోని తుక్కుగుడలో జరిగే కాంగ్రెస్ బహిరంగ సభకు నకిరేకల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెల్లనున్నట్లు కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ తెలిపారు. నకిరేకల్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోనియాగాంధీ పాల్గొనే విజయభేరి బహిరంగ సభకు పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో నకిరేకల్ నియోజకవర్గం నుండి 500 వాహనాలతో వెళ్తున్నట్లు తెలిపారు

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

**చిట్యాలరూరల్,సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన ఆవుల మహం కాళి, పామనగుళ్ల రాములమ్మలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆగ్రామంలోని మృతుల నివాసాలకు వేర్వేరుగా వెళ్లి మహంకాళి, రాములమ్మ చిత్రపటాలకు పూలు వేసి అంజలి ఘటించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను భూతి సంతాపాన్ని తెలిపారు. మహంకాళి భర్త భిక్షమయ్యకు రూ. 15వేలు నగదును ఆర్థికసాయంగా అందజేశారు. అలాగే నల్లబెల్లి ముత్తయ్య, పామన గుళ్ల భిక్షంలు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది ప్రస్తుతం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకుని వారిని పరామర్శించి,



ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసి జనగాం నర్సింహగౌడ్, యువజన విభాగం మండల ఉపాధ్యక్షుడు నకిరే కంటి శివగౌడ్,బత్తుల వెంకన్న, కొండే మల్లయ్య, పామనగుళ్ల వెంకన్న, బత్తుల లింగస్వామి, జనగాం నవీన్,మామిడాల పాండు, పామనగుళ్ల స్వామి పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**చిట్యాల, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**



చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన రేవతి, శ్రీవిద్యలు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికై అవార్డు పొందిన ఉపాధ్యాయులను విద్యా కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యా కమిటీ చైర్మన్ పోలేపల్లి సత్యనారాయణ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై. రాధిక, పద్మజ, కవిత, సైదులు, మంజుల, సత్తయ్య, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడి ఉద్యోగులకు గ్రాడ్యూటి చెల్లించాలి

**నకిరేకల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :**

సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడి ఉద్యోగులకు గ్రాడ్యూటి చెల్లించాలని సిఐటియూ జిల్లా కమిటి సభ్యులు వంటెపాక వెంకటేశ్వర్లు అన్నారు. నకిరేకల్‌లో అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరవదిక సమ్మె శనివారం ఐదవరోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేక్యాంప్ కార్యాలయం ముట్టడి చేపట్టారు. 45 ఏళ్ళుగా ఐసిడిఎస్‌లో పని చేస్తూ పేద ప్రజలకు సేవలు అంది స్తున్న అంగన్‌వాడి ఉద్యోగులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. తెలంగాణలో సుమారు 70 వేల మంది అంగన్‌వాడి ఉద్యోగులు పని చేస్తున్నారని, కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలన్నారు. తమిళనాడు, పాండిచ్చేరి, కర్ణాటక రాష్ట్రాలలో మాదిరిగ అంగన్‌వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి హెల్త్‌కార్డులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్



వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడిశెటి నాగమణి, అంగన్‌వాడి టీచర్స్ ధనమ్మ, గౌరి, లక్ష్మి, శోభారాణి, సరిత, అండాలు, లుర్ధుమేరి, లలిత, జయమ్మ, అరుణ, సుమిత్ర, చంద్రమ్మ, మంగ, కవిత, విజయలక్ష్మి, నాయకులు గుడుగుంట్ల బుచ్చిరాములు, కొపనఉపల అంజయ్య, పొడిశెట్టి అంజయ్య, పొడిశెటి వీరయ్య, భీమనబోయిన సైదులు, పుట్ట జానయ్య తదితరులు ఉన్నారు.

## నర్సింహా మృతికి ఎమ్మెల్యే చిరుమర్తి నివాళి

**చిట్యాలరూరల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**




చిట్యాల మండలంలోని ఎలికట్టె గ్రామానికి చెందిన కాటం నర్సింహా అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం ఆగ్రామంలోని మృతుడి నివాసానికి నర్సింహా మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 20వేలు నగదును ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ ఉయ్యాల సత్తయ్యగౌడ్, ఎంపీటీసీ గొలనుకొండ దశరథ తదితరులు ఉన్నారు.

## ఘనంగా లక్ష పుష్పార్చన

### భక్తులతో కిటకిటలాడిన చెర్వుగట్టు

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

శ్రావణ మాసం అమావాస్య సందర్భంగా చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది.అమావాస్య ప్రత్యేక పూజలలో పాల్గొని మొక్కులు చెల్లించడానికి అనేక ప్రాంతాలనుండి తరలి వచ్చిన భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామి వారి పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ప్రతి నెల అమావాస్య సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, సాయంకాలం లక్ష పుష్పార్చన, జాగరణ నిర్వహిస్తారు.ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం శుక్రవారం లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించారు.అనేక ప్రాంతాల నుండి వచ్చిన భక్తుల పంచాక్షరి నామస్మరణతో చెర్వుగట్టు గుట్ట మారుమ్రోగింది.కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



## పట్టించుకోకపోతే మళ్ళీ సమ్మె...

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**



గ్రామ పంచాయితీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని 34 రోజులు సమ్మె నిర్వహించగా మంత్రి ఇచ్చిన హామీ మేరకు తాత్కాలికంగా సమ్మెనను నిలిపి విధులకు హాజరవుతున్నారని, కానీ ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి ఎటువంటి చర్యలు చేపట్టినట్టు పరిస్థితితులు కనిపించడం లేదని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేదంటే మళ్ళీ సమ్మె చేపట్టడం తప్పదని, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టకపోతే మరో పోరాటానికి సిద్దం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి చింతపల్లి బయ్యన్న పిలుపునిచ్చారు.శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు గ్రామ పంచాయితీ కార్మికులు చేసిన ధర్నాకు ఆయన మద్దతిచ్చి మాట్లాడారు.ఈఈ నెల 27న చేపట్టనున్న కలెక్టరేట్ ముట్టడికి అందరూ తరలి రావాలని కోరారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నరుకుడు బిందెల నరసింహ, మండల అధ్యక్షుడు మంద యల్లయ్య, బుచ్చి రాములు, కాశయ్య, పూలమ్మ, శ్యామల మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలకు ఓటర్ జాబితాను సిద్ధం చేయాలి

### ఓటర్ జాబితా పరిశీలకురాలు కె.నిర్మల



ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ: సాధారణ ఎన్నికలకు ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ఓటర్ జాబితాను పారదర్శకంగా సిద్ధం చేయాలని ఓటర్ జాబితా పరిశీలకురాలు కె.నిర్మల తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. 2023 ఓటర్ జాబితాను సిద్ధం చేయడానికి ఓటరు నమోదు మార్పులు, చేర్పులకు ఎన్నికల సంఘం సూచించిన షెడ్యూల్ ప్రకారం అన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ ఈనెల 19వ తేది వరకు మాత్రమే సమయం ఉన్నందున అర్హత ఉన్నవారు ఏ ఒక్కరూ మిగిలిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నోటిఫికేషన్ వచ్చినాక ఎలాంటి మార్పులకు, చేర్పులకు అవకాశం ఉండదు. కావున రాజకీయ పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయిలో ఏజెంట్ల ద్వారా ఓటర్ జాబితాలను సరిచూసుకోవాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే అన్ని సమస్యలు పరిష్కరించుకొని సిద్ధంగా ఉండాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా బిఎల్ఓలకు సరైన సమాచారం ఇచ్చి సహకరించాలన్నారు. ఓటర్లు కూడా తమ ఓటు ఉన్నదా లేదా అని ఒకసారి చెక్ చేసుకునేలా ఏజెంట్లు కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ఆరునియోజకవర్గాలు ఉన్నట్లు ఆయా నియోజకవర్గాలకు మొత్తం 1766 పోలింగ్ స్టేషన్లు, 1384525 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 1766 మంది బిఎల్ఓలు, 177 సూపర్వైజర్లు, 179 సెక్టార్ అధికారులు, 179 పోలీస్ సెక్టార్ అధికారులు కలిసి క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్నారని ఆయన వివరించారు. ప్రతి వారం రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సమీక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఓటర్ నమోదు అధికారులు జె.శ్రీనివాస్, హేమంత్ కేశవ్‌పాటిల్, రవి,చెన్నయ్య, శ్రీరాములు, దామోదర్‌రావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు నర్సిరెడ్డి సిపిఎం, పిచ్చయ్య బిఆర్ఎస్, లింగస్వామి బిజెపి, అశోక్ కాంగ్రెస్, యాదగిరి బిఎస్‌పి, శేఖర్‌రెడ్డి టిడిపి, కుతుబుద్దీన్ ఆప్, మోయిన్ ఎంఐఎం, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రం, చెక్ యూవర్ ఓటు కేంద్రం పరిశీలన



సూర్యాపేట,సెప్టెంబర్16(ప్రభాతవార్త); ఓటర్ నమోదు వేగం పెంచాలి.ప్రభుత్వ కార్యదర్శి ఉమ్మడి జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు.కె. నిర్మల, ఎంత్ జిల్లాలో ఓటర్ల జాబితా రూపకల్పన సజావుగా జరగాలని ఓటరు జాబితా పరిశీలకులు, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కె. నిర్మల సూచించారు. సూర్యాపేట పట్టణంలోని జూనియర్ కళాశాలలో ని 37, 38 పోలింగ్ కేంద్రాలని అలాగే స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఏరియా ఆసుపత్రి వద్ద ఉన్న చెక్ యూవర్ ఓటు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్ తో కలసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ18 - 19 సంవత్సరాల వయస్సు కలిగిన ఓటరు నమోదు కార్యక్రమం వేగం పెంచాలని అలాగే ఓటరు నమోదు పై విస్తృత ప్రచారం జరగాలని అన్నారు. ఫామ్ 6,7,8 ద్వారా అందిన దరఖాస్తు లను అలాగే అబ్యంతరాలు రిజిస్టర్ లో నమోదు చేసే తీరును పరిశీలించారు. వైకల్యం ఉన్న వారి ఓటర్ నమోదు జిల్లాలో ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. అర్హత కలిగిన యువత ఓటరుగా నమోదు కావాలని అలాగే ఓటర్ సర్వీస్ పోర్టల్ ద్వారా నూతన ఓటర్ లకు అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమలో ఆర్.డి.ఓ వీర బ్రహ్మ చారి, తహసీల్దార్ శ్యాం సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీ సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉంది: ఎమ్మెల్యే



మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త : తెలంగాణలోని అన్ని ప్రభుత్వశాఖల, ఒప్పంద, పొరుగు సేవల తాత్కాలిక ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఏఐటియుసి, సిఐటియుసి అధ్వర్యంలో అంగన్‌వాడీలు గత 6 రోజులుగా చేస్తున్న సమ్మెలో భాగంగా శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తమ సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం చొరవ చూపేలా చూడాలని కోరుతూ ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమాషాలా, నాటకాలు ఆడుతున్నారా..అంటూ మళ్లీ నోరు జారారు.. తమ డిమాండ్ల సాధన కోసం ఆరు రోజులుగా నిరవధిక సమస్యపైన అంగన్‌వాడీలు..తమ గోడు వెళ్లబోసుకునేందుకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకోగా గతంలో కంటే ప్రభుత్వం అంగన్‌వాడీల వేతనాలు పెంచిందని, వారి సర్వీస్ నిబంధనలు, ప్రభుత్వం వారికి ఏ మేరకు సహాయపడాలో అంతకంటే ఎక్కువనే చేస్తుందని, అది ఆలోచించకుండా సమ్మెలంటూ ప్రభుత్వంపై వత్తిడి పెంచేలా నిరసన తెలియజేయడంపై అసహనం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల సమ్మెపై స్పందించిన సంబంధిత మంత్రి సత్యావతిరాథోడ్ అంగన్‌వాడీ ఉద్యోగ విరమణ అనంతరం కలిగే పలు ప్రయోజనాలను ప్రకటించి సమ్మె విరమణకు సహకరించాలనడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మల్లు గౌతమ్‌రెడ్డి, బంటు వెంకటేశ్వర్లు, ఎండి సయీద్, వల్లపట్ల వెంకన్న, లింగానాయక్, రాంమూర్తి, అంగన్‌వాడీ టీచర్లు బైరెడ్డి రాణి, పార్వతి, భార్గవి, లలిత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

### విజయభేరి సభను విజయవంతం చేయాలి : దైద రవీందర్



నకిరేకల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త: నేడు హైదరాబాద్ మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో టిపిసిసి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విజయభేరి భారీ బహిరంగ సభకు తెలంగాణ సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ మరియు జాతీయ కాంగ్రెస్ అగ్ర నాయకులు పాల్గొని 2023 ఎన్నికల సందర్భంగా తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే 6 గ్యారెంటీ పథకాలను సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ ప్రకటించబోతున్నారు. ఈ బహిరంగ సభకు నకిరేకల్ నియోజకవర్గం రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్, కేతేపల్లి మండలాల నుండి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వం లో 500 వాహనాలలో ప్రజలు, కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలతో భారీగా జనసమీకరణతో బయలుదేరి విజయబేరి సభకు పోతున్నట్లు కాంగ్రెస్‌పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలి

### – కాంగ్రెస్ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు జిల్లపల్లి పరమేష్



నల్లగొండటౌన్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా తక్కుగూడలో ఆదివారం జరిగే కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు, నల్లగొండ వైస్ ఎంపిపి జిల్లపల్లి పరమేష్ శనివారం కోరారు. ఈ బహిరంగ సభకు నల్లగొండ జిల్లాలోని 6 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఓబిసి విభాగం నియోజకవర్గ, మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల కమిటీ నాయకులంతా పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమపథకాలు అందుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ ్యర్థుల గెలుపులో ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పని చేయాల్సి న అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ పాల్గొనే కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటాం

### -అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి



వలిగొండ, ప్రభాతవార్త : యూరియా పంపిణీలో కొరత లేకుండా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. శనివారం స్థానిక పీఏసీఎస్ సెంటర్‌లో ఉన్న యూరియా కేంద్రానికి తనిఖీ చేసి మాట్లాడుతూ .. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, యూరియా పంపిణీపై జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎఎవో అంజనీదేవిని ఆదేశించారు. అదేవిధంగ ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో చర్చించారు. అనంతరం మండలంలోని మత్స్యగిరిలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలోని మత్స్యగిరీశుని దర్శించుకుని ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పీ.శ్రీనివాస్‌రెడ్డి, ఏఈవో మల్లేశం, పీఏసీఎస్ ఛైర్మన్ సురకంటి వెంకట్‌రెడ్డి, సొసైటి సీఈవో అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు స్వీకరించిన సరిత



తుర్కపల్లి, ప్రభాతవార్త : తుర్కపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.ఉమాదేవి వ్యక్తిగత సెలవులపై వెళ్లినందున బొమ్మలరామారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి బానోత్ సరితకు భూక్యా సుశీలరవీందర్‌నాయక్ ఎంపీడీవోగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్‌ను ఎంపీడీవోని సన్మానించి సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో దత్తాయిపల్లి ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, ఎంపీవో వెంకటేశ్వర్లు, సీనియరన అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, జూనియన్ అసిస్టెంట్ ఏ.సంతోష్, ఇరగదిడ్ల కరుణాకర్, ఎంపీవో వెంకటేశ్వర్లు సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఏ.సంతోష్, ఇరగదిడ్ల కరుణాకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రజాకార్ల దాడికి సాక్షిగా గుండ్రాంపల్లి

- నైజామోన్ని తరిమిన గడ్డ
- చైతన్యంగా పోరాటానికి కదలిన గ్రామాలు
- నేలకొరిగిన వందల మంది యోధులు

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :** కాల్మొక్తా బాంచన్ దొర అంటూ అంటూ ఆనాడు తెలంగాణ ప్రజల దయనీయ స్థితి, నాటి పరిస్థితుల్లో నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల ఆగడాలకు విసుగు చెందిన ప్రజలు సాయుధ పోరాటానికి పూనుకున్నారు. రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించి నిజాం సర్కార్‌కు చరమగీతం పాడుతామని ఉద్యమించిన సాయుధ పోరాటానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తుంది చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామం. రజాకార్ మూకలు ఈ ప్రాంత ప్రజల ధన, మాన, ప్రాణాలను హరిస్తుంటే ఆ ఊరు తల్లడిల్లిపోయింది.


గుండ్రాంపల్లి లోని అమరవీరుల స్మారక స్థూపం

**మజ్లీస్ ఇత్తెహదూల్ ముసల్మాన్ సంస్థ ఏర్పాటు :** భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతర ం హైద్రాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి నిజాం రాజు విముఖత వ్యక్తం చేయడంతో భారత ప్రభుత్వం నుండి ఒత్తిడి పెరిగే అవకాశం ఉందనుకుని నిజాం ప్రభుత్వానికి అండగా ఉంటామని 1947-48 సంవత్సరంలో ఖాసిం రజ్వీ సారథ్యంలో మజ్లిస్ ఇత్తేహదుల్ ముసల్మాన్ అనే స్వచ్ఛంధ సంస్థను ఏర్పాటు చేసి నిజాం అండతో వాలంటీర్లను నియమించింది. అందులో పనిచేసే కార్యకర్తను రజాకార్(స్వచ్ఛంధ కార్యకర్త) అని పిలిచేవారు.

**లక్ష్యాన్ని మరిచిన రజాకార్ మూకలు :** నిజాం ప్రభుత్వానికి అండగా ఉంటామని ఏర్పడిన స్వచ్ఛంధ సంస్థ సభ్యులు ఆచరణలో తమ లక్ష్యాన్ని మరచి ఆయుధాలను సమకూర్చుకుని గడీలను ఏర్పాటు చేసుకున్నారు. తెలంగాణ ప్రాంతంలోని నిజాం ఆధీనంలోని గ్రామాలపై దాడులు చేస్తూ దౌర్యన్యాలకు తెరలేపారు. ప్రజల నుండి పెద్ద ఎత్తున పన్నులు వసూలు చేయడం, పన్నులు చెల్లించని వారిపై దాడులు చేసేవారు. పేద, ధనిక అనే తేడా లేకుండా మహిళలను విచక్షణరహితంగా దాడులకు గురి చేస్తూ అత్యాచారాలు, దోపిడిలకు పాల్పడ్డారు.

**దౌర్జన్యాలకు శ్రీకారం చుట్టిన సయ్యద్ మక్బూల్ :** సూర్యాపేట తాలూకాలోని వర్ధమానుకోటకు చెందిన సయ్యద్ మాక్బూల్(సైదిమోల్) అనే వ్యక్తి తన అక్క నివాసముంటున్న గుండ్రాంపల్లి గ్రామానికి కుటుంబ సభ్యులతో బతుకుదెరువు కోసం వచ్చాడు. పక్కనే ఉన్న ఏపూరు గ్రామంలోని ఓ భూస్వామి వద్ద పనిలో చేరారు. కొద్ది కాలానికే రజాకార్లతో కలిసి దళ సభ్యులుగా ఏర్పరచుకుని గ్రామంలో అనేక అరాచకాలు, మతమార్పిడిలు, భూ ఆక్రమణలకు పాల్పడుతూ బురుజును(నేడు అది ప్రాధమిక పాఠశాలగా కొనసాగుతుంది)నివాసంగా ఏర్పాటు చేసుకున్నాడు. ఆనాటి మక్బూల్ అరాచకాలకు ఈ ప్రాంతంలో అంతు లేకుండా పోయింది. మక్బూల్ అరాచకాలకు వ్యతిరేకంగా గుండ్రాంపల్లి కేంద్రంగానే భారత కమ్యూనిస్టు పార్టీ ఆత్మరక్షణ దళాలను ఏర్పాటు చేసుకుని, నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులు తమ పోరాటాన్ని ముందుకు నడిపారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం జరిగిన నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగింది. ఈ నేపథ్యంలో ఆంధ్ర మహాసభ పేరుతో ప్రజలను చైతన్యపరుస్తూ ప్రజలను రక్షించేందుకు సాయుధ పోరాటంలో ఏపూర్, రెడ్డిబావి, సైదాబాద్, గుండ్లబావి, పంతంగి, ఆరెగూడెం, పలివెల, వెలిమినేడు, పెద్దకాపర్తి, చిన్నకాపర్తి, వెలికట్టె గ్రామాలకు చెందిన నాటి యువకులు దళాలుగా ఏర్పడి రజాకార్లకు ఎదురొడ్డి దాడులు చేసేవారు. దీనిని సహించని మక్బూల్ తిరుగుబాటు దారులపై దాడులు చేశాడు. ఒకసారి అతని దాడిలో దొరికిన వందల మంది యువకులను(30)మందిని మాత్రమే గుర్తించారు. గుండ్రాంపల్లిలో బంధించాడు. వీరందరిని ఎడ్ల బండికి కట్టిపడేసి గుండ్రాంపల్లి నడిబొడ్డున గల మసీదు ఎదురుగా ఉన్న (నేడు ఏపూరు గ్రామానికి వెళ్లే దారిలోని కూడలి) బావిలో పడేసి సజీవ దహనం చేశాడు. ఈ సంఘటనతో సాయుధ పోరాటంలో పాల్గొంటున్న వారు తమ పోరాటాలను ఉధృతం చేశారు. సయ్యద్ మక్బూల్ ఆధ్వర్యంలో రజాకార్ల సేనలు కొనసాగించిన అఘాయిత్యాలకు నెత్తుటి సాక్ష్యంగా నిలిచింది గుండ్రాంపల్లి గ్రామంలోని తెలంగాణ మృతవీరుల స్మారక స్థూపం.

**సయ్యద్ మక్బూల్‌పై దాడులు :** గుండ్రాంపల్లితో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో సయ్యద్ మక్బూల్ చేసిన అరాచకాలను ఎదురిస్తూ సాయుధ పోరాట దళాలు రెండుసార్లు దాడులు జరిపాయి. మునుగోడు మండలం పలివెలకు చెందిన కమాండర్ కొండవీటి గురునాథరెడ్డి నాయకత్వంలో చిట్యాల మండలం వెలిమినేడుకు చెందిన అంతయ్య మరికొంత మంది సభ్యుల దళాలు మక్బూల్‌పై ఒకేసారి దాడి చేసేందుకు ప్రణాళికను రూపొందించాయి. దీనిని గ్రహించి ఈ దాడి నుండి మక్బూల్ తప్పించుకున్నాడు. దీంతో దళాల్లో పాల్గొన్న యువకులు అజ్ఞాతంలోకి వెళ్లారు. మరోసారి వీరు జరిపిన దాడిలో మక్బూల్ చేయి విరిగినప్పటికీ ప్రాణాలతో తప్పించుకుని పారిపోయాడు. కానీ అతని భార్య, కూతురును మట్టుబెట్టారు. అనంతరం మక్బూల్‌కు సహకరించిన వారి ఇండ్లపై దాడి చేసి వారిని చంపేశారు. ఈ ఘటనతో మగ్బూల్ కసి పెంచుకుని గ్రామంలో మరిన్ని దాడులకు పాల్పడ్డాడు. భారత సైన్యం రంగ ప్రవేశం చేయడంతో వారు ఊరు నుండి పారిపోయారు. 1948, సెప్టెంబర్ 17న హైద్రాబాద్ నిజాం సంస్థానం భారతదేశంలో విలీనం కావడంతో నిజాం నిరంకుశ పాలనకు రజాకార్ల అరాచకాల నుండి గ్రామానికి, ఈ ప్రాంత ప్రజలకు విముక్తి కలిగింది. ఆనాటి నుండి విమోచన సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినంగా జరుపుకుంటున్నారు.

**అమరవీరుల స్మారక స్థూపం ఏర్పాటు :** 1948 నాటి పోరాటంలో అమరులైన 30 మందిని బావిలో పడేసిన చోట 1993, జూన్ 4వ తేదీన


గ్రామంలో సయ్యద్ మక్బూల్ నివసించిన ఇల్లు

భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ మృతవీరుల స్మారక స్థూపాన్ని నిర్మించి ఆవిష్కరించారు. జాతీయ రహదారి విస్తరణలో స్తూపాన్ని తొలగించగా మరోచోట స్మారక స్థూపాన్ని నిర్మించారు. ఈ స్థూపం వద్దనే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పోరాట యోధులను స్మరిస్తూ నివాళులర్పించడం ఆనవాయితీగా జరుగుతుంది.


నాడు రజాకార్ల చేతిలో బంధీయైన గుండ్రాంపల్లి గ్రామ ముఖ చిత్రం

### గుండ్రాంపల్లి చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి

### గరిషె శేఖర్(చిట్టిబాబు), గుండ్రాంపల్లి



రజాకార్లకు, నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గుండ్రాంపల్లి గ్రామ చరిత్రకు తగిన గుర్తింపునిచ్చి, బావి తరాలకు తెలిపే విధంగా పోరాట చరిత్రను ప్రభుత్వం పాఠ్యాంశాలలో చేర్చాలి. గ్రామంలో స్మృతి వనాన్ని నిర్మించి, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి. సెప్టెంబర్ 17 ఉత్సవాలను గ్రామంలో అధికారికంగా నిర్వహించాలి.

### మగ్బూల్ చెంపమీద కొట్టాడు: నమ్ముల బుచ్చయ్య, గుండ్రాంపల్లి



నాకు ఐదేళ్ల వయసు ఉన్నప్పుడు ఒకరోజు ఆడుకునే సమయంలో మక్బూల్ ఎదురైతే నమస్తే పెట్టలేదని చెంప మీద కొట్టాడు. మక్బూల్ గ్రామంలో అనేక అరాచకాలు చేస్తూ ఎంతోమంది ధన, మాన ప్రాణాలను హరించాడు. ఆయనకు వ్యతిరేకంగా పనిచేసే వారినందరినీ చంపి బావిబొందలో పడేశాడు. మక్బూల్‌కు భయపడి అందరూ ఊరు విడిచి అజ్ఞాతంలోకి వెళ్లారు. భారత ప్రభుత్వ మిలిటరీ గ్రామంలోకి వస్తుందనే సమాచారం తెలుసుకుని మా ఊరి నుండి పారిపోయాడు. నిజాం పరిపాలన ముగిసిన తర్వాత మేము ప్రశాంతంగా ఉంటున్నాము.

## కోదాడలో దందాలు నడిపింది ఉత్తమ్‌కుమార్‌రెడ్డి : ఎమ్మెల్యే



**కోదాడ రూరల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికల్లో తనకు బలమైన ప్రత్యర్థులు ఎవరు లేరని, తనకున్న ప్రజా బలం, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల తాను విజయం సాధిస్తానని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. కోదాడ నియోజకవర్గంలో ఉత్తమ్ దంపతులు టూరిస్టులుగా మారారని, వారిని కోదాడ నియోజకవర్గ ప్రజలు ఎప్పుడో మర్చిపోయారని విమర్శంచారు. రాజకీయంగా తనకు జన్మనిచ్చిన కోదాడ నియోజకవర్గాన్ని ఎందుకు వదిలి వెళ్లాడో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోదాడ నియోజకవర్గ ప్రజలకు సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. కోదాడలో దందాలను ప్రోత్సహించిన, క్లబ్బులు నడిపిన చరిత్ర ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఉన్నదని, ఆయన తనపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కోదాడ నియోజకవర్గంలో తనకు ప్రజాబలం ఉందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తన గెలుపు బాట అన్నారు. నియోజకవర్గంలో పేద వారి ఇళ్ల కోసం 6 వేల మందికి గృహలక్ష్మీ పథకాన్ని, 1100 మందికి దళిత బందు పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. కోదాడ నియోజకవర్గంలో ఇప్పటివరకు అపరిష్కృతంగా పలు సమస్యలను పరిష్కారం చేసినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో విజయం సాదించి నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఏపీ మాజీ సీఎం చంద్రాబాబు అరెస్ట్ అప్రజాస్వామికం అని, రాజకీయాల్లో ఇలాంటి కక్ష సాదింఉ తగదన్నారు.

## చౌటుప్పల్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు కె.నిర్మల



**చౌటుప్పల్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

చౌటుప్పల్‌లోని బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు 32,33,36,37లను శనివారం రాష్ట్ర ఎన్నికల రోల్ అబ్జర్వర్ కె.నిర్మల సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్టాపు చేసిన సౌకర్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అదే విధంగా ఫారం 6,7,8లను పరిశీలించారు. అనంతరం బూత్ లెవెల్ అధికారుల పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్వో కె.దామోదర్, తహశీల్దార్లు ఎ.రవీందర్‌రెడ్డి, ఎస్.హరికృష్ణ, ఎన్నికల టిడి దీపక్, ఆర్ఐలు బాణాల రాంరెడ్డి, కొప్పుల సుధాకర్‌రావు, జి.నరేందర్‌రెడ్డి తదితరులున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన మున్సిపల్‌చైర్‌పర్సన్, కమీషనర్



**మోత్కూరు, ప్రభాతవార్త :** వినాయక చవితిని పురస్కరించుకుని మోత్కూరు పురపాలక కార్యాలయ ఆవరణలో మట్టి విగ్రహాలను మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, మున్సిపల్ కమీషనర్ సీ.శ్రీకాంత్‌లు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, వార్డు కౌన్సిలర్‌లు, కో.ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలకు స్ఫూర్తి తెలంగాణ సాయుధ పోరాటం



**త్రిపురారం,16,సెప్టెంబర్,ప్రభాతవార్త:**

ఎర్రజెండా నీడలోనే ప్రజా సమస్యలపై పోరాటాలు సాగి స్తుందని,తెలంగాణ సాయుధ పోరాటమే నేటి ప్రజా పోరాటాలకు స్ఫూర్తి అని ఏఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎంసిపిఐ యూ జిల్లా కమిటి ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతు సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా పార్టీ జిల్లా కమిటి కార్యదర్శి వస్కుల సైదమ్మ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధపోరాట వీరులకు ఘనంగా నివాళులర్పించారు. పార్టీ సాగర్ డివిజన్ కార్యదర్శి పోతుగంటి కాశి అధ్యక్షన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా హక్కులు సంక్షేమం కొరకు నిరంతరం పోరాడే ఎంసిపిఐయూ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య చూపిన దారిలోనే సాయుధ పోరాట వీరులు భీమిరెడ్డి నర్సిరెడ్డి,మద్దికాయలు ఓంకార్ ,మల్లు స్వరాజ్యం దేవులపల్లి వెంకటేశ్వర్‌రావు చాకలి ఐలమ్మ నాయకత్వంలోని యోధులుపేదలకు 10లక్షల ఎకరాల భూములు పంచిన ఘతన వారికే దక్కిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ధళితులకు మూడెకరాలభూమి, అర్హులైనవారందరికీ డబల్ బెడ్రూం,స్థానికులకు విద్య,ఉద్యోగ రంగాలలో తగిన ప్రాధాన్యత కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. చట్టసభల్లో మహిళలకు 30శాతం రిజర్వేషన్ ,బిసి గణన చేపట్టి ఆయా వర్గాలకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వస్కుల కిరణ్,రామంజి, జ్యోతి,ఆశీర్వాదం, గురవయ్య, మారయ్య, మహేష్,వేణు, శీనునాయక్, అరుణ్,ఉన్నారు.

## పర్యావరణ కోసం మట్టి విగ్రహాలే వాడాలి: మున్సిపల్ చైర్మన్ భార్గవ్



**మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణ కోసం వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలు వాడటమే మంచిందని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. శనివారం పట్టణంలోని హనుమాన్‌పేటలో సిఎంఅర్‌షాపింగ్‌మాల్ అధ్వర్యంలో మట్టి గణపతిలను చైర్మన్ భార్గవ్, స్థానిక కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యామ్‌ల చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాతావరణం కాలుష్యం కాకుండా మట్టి గణనాధులను ప్రతిష్టించి ఈ నవరాత్రులు పూజలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎంఅర్ నిర్వాహకులు శ్రీనివాస్, వెంకట్రావ్, భాను, రాము, కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్, నాయకులు అయోధ్య, సైదిరెడ్డి, లింగారెడ్డి, అశోక్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



**మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

సమ్మె విరమింప చేసే సమయంలో పంచాయతీ కార్మిలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని గ్రామపంచాయతీ కార్మిక, ఉద్యోగ సంయుక్త కార్యాచరణ కమిటి డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం స్థానిక మండల పరిషత్ ఎదుట సమ్మె నిర్వహించి ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ తమ న్యాయమైన సాధన కొరకు గతంలో 34 రోజుల సమ్మెను విరమింప చేసేందుకు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధిశాఖ ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇచ్చిన హామీ మేరకు సమ్మెను తాత్కాలికంగా విరమింపచేశామని, సమ్మె విరమణ సమయంలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు తమ ప్రధాన డిమాండ్ల సాధనలో ప్రభుత్వం తాత్సార్యం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిపి జెఎసి నాయకులు మల్లు గౌతమ్‌రెడ్డి, శోభన్‌బాబు, వీరయ్య,మంద అనూక్, శివ, ధైద నాగయ్య, ముద్దం మట్టయ్య, నీరుడు రాములు, సైదులు, ధైద వెంకటయ్య, నర్సయ్య, నాగరాజు, వీరమ్మ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాన్ని కలిగి ఉండాలిః ఎమ్మెల్యే భగత్



**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 16:**

విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాన్ని కలిగి ఉండాలని, నైపుణ్యం కలిగి ఉన్నప్పుడే ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల ఉద్యోగ అవకాశాలు వస్తాయని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం హాలియాలోని లక్ష్మినర్సింహ గార్డెన్స్‌లో నోముల ఎన్ఎల్ పౌండేషన్ అధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో బీఅర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే అనేక పరిశ్రమలు వచ్చాయని, ఐటీ రంగాన్ని కేవలం హైదరాబాద్‌కు పరిమితం కాకుండా జిల్లా కేంద్రాల్లో కూడా ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ శాఖల్లో 1,20,00 ఉద్యోగాలను కల్పించిందని, ప్రైవేటు రంగ సంస్థల్లో 15 లక్షల మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఅర్‌ది అన్నారు. నేను ఇంజనీరింగ్ పూర్తి చేసిన తర్వాత ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగంలో చేరానని, ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగంలో చేరితేనే క్రమశిక్షణ, పనిపట్ల అంకితభావం కలుగుతుందని మా నాన్న చేసిన విజ్ఞప్తి మేరకు మా నాన్న ఎమ్మెల్యే అయినప్పటికీ మొదట నేను 4వేల ఉద్యోగానికి ప్రైవేటు కంపెనీలో చేరానని తండ్రి నోముల నర్సింహయ్యను తలుచుకొని భావోద్వేగానికి గురై కంటతడిపెట్టారు. ఈప్రాంతంలో చదువుకున్న యువతి యువకులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని ప్రతి ఏటా జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వివిధ కంపెనీ ప్రతినిధులు ఎంపిక చేసిన సుమారు 700 మందికి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్ జటావత్ రవి, చెరుపల్లి ముత్యాలు, మెరుగు రామలింగయ్య, నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, ఉర్లగొండ వెంకటయ్య, బొల్లం రవి, సురభి రాంబాబు, పొదిల శ్రీనివాస్, జంగాల లక్ష్మమ్మ, డొనిమిక్, సలీం, అన్వర్, తిరుమల్, పగడాల సైదులు, మాతంగి కాశయ్య, జింకల ప్రసాద్, పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల జీతం ఈసంన్నర కష్టం జామున్నర

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 16:**

48 సంవత్సరాలుగా అనేక సేవలందిస్తూ బాలికా శిశు మరణాలు తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు అయాలకు ఈసన్నర జీతమిచ్చి జామున్నర కష్టం చేయించుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర నాయకురాలు కంకణాల నివేదితరెడ్డి అన్నారు. శనివారం హాలియాలో అంగన్‌వాడీ టీచర్లు, అయాలు చేస్తున్న నిరవధిక సమ్మె అరో రోజుకి ముఖ్య అతిధిగా హాజరై మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తపరిచారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేసీఅర్‌కి వీరి సేవలు కనిపించడం లేదా, ఎందుకు మహిళల పట్ల ఇంత వివక్షత అని ప్రశ్నించారు. ఒక మహిళా మంత్రిగా ఉండి సత్యరాథోడ్ బ్రతుకుదెరువు జీతాలు పెంచలేము కానీ సచ్చినంకా సమాధి ఖర్చులకు మాత్రం పెంచుతామనడం వారి నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. 2018లో సెంట్రల్ గవర్నమెంట్ పెంచిన టీచర్‌కు 1500, అయాకు 750,మినీ టీచర్‌కు 1250 పెంచితే నేటికి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలను రెగ్యులర్‌చేసి కనీస వేతనం అమలు చేయాలని, బీఎల్‌వో డ్యూటీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటాలకు మద్దతుగా ఉంటామని, సెంట్రల్ గవర్నమెంట్‌తో మాట్లాడి న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం అయ్యే వరకు కృషి చేస్తానని



హామీ ఇచ్చారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ వద్ద మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు, అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి మనెమ్మ, యాదమ్మ, వసుంధర, సుగుణమ్మ, అరుణ, ఎల్లమ్మ, ప్రేమలత, శాంతమ్మ, శ్రీదేవి, నీలా, రజిత తదితరులు పాల్గొన్నారు.




## మా వేతనాలు ఇప్పించి ఆదుకోండి

**త్రిపురారం,16,సెప్టెంబర్,ప్రభాతవార్త:**



మల్టీపర్పస్ విధానంతో తక్కువ వేతనాలతో ఎక్కువ పని చేయించుకుంటూ అవికూడా ప్రతి నెల చెల్లించకపోవడంతో అర్థాకలితో అలమటిస్తున్నామని పంచాయతీ కార్మికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఎంపిడివో అలివేలు మంగమ్మకు వినతి పత్రం అందజేశారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షులు పోలె సాంబయ్య మాట్లాడుతూ గత 7నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు వెంకన్న, మండల కార్యదర్శి అల్లాడి శ్రీను, ముత్తమ్మ, సైదులు,హర్ష,సాలమ్మ, రాములు, సత్యనారాయణ చారి, మహేష్,తదితరులు ఉన్నారు.

## విజయభేరి సభకు వేలాదిగా తరలిరావాలి

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**



తెలంగాణ అకాంక్ష నెరవేర్చిన సోనియమ్మ రుణం తీర్చుకునే సమయం అసన్నమైందని..తెలంగాణ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సామాజికవేత్త, మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. శనివారం స్థానిక రాజీవ్‌భవన్‌లో అయన మాట్లాడుతూ హైద్రాబాద్‌లోని మహేశ్వరం నియోజకవర్గం తక్కుగూడలో జరగబోయే కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభకు జన సమీకరణకు సంబంధించిన మిర్యాలగూడ నియోజకవర్గ సమీక్ష సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ నాయకులు, బిఎల్అర్ బ్రదర్స్ స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్‌భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎల్అర్ మాట్లాడుతూ హైద్రాబాద్‌లో జరిగే విజయభేరి బహిరంగ సభకు భారీగా జన సందోహం తరలిరావాలని కోరారు. మిర్యాలగూడ నుండి దాదాపు 6వేల మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బిఎల్అర్ బ్రదర్స్ తరలివెళ్తున్నారన్నారు.

## మహిళా అదృశ్యం

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మండలం లక్ష్మిపురం గ్రామానికి చెందిన పాల్వాయి సైదమ్మ(38) అనే మహిళ అదృశ్య మైనట్లు మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నర్సింహులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 12న భార్యభర్తలు ఘర్షణపడి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లిపోయినట్లు అమె కుమార్తె అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నాటి నుండి చుట్టు ప్రక్కల గ్రామాల్లో, బంధువుల ఇళ్లలో విచారణ చేసినప్పటికీ అచూకీ లభ్యం కాకపోవడంతో రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అచూకీ తెలిసిన వారు మిర్యాలగూడ రూరల్ పోలీసులకు సమాచారం అందజేయాలని ఎస్ఐ కోరారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభ

**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**
శనివారం పెన్‌పహాడ్ మండలం చీదేళ్ల గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ముగింపు సభలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాయుధ దళములో పనిచేసిన చినపంగి గోపయ్య ఇంద్రపెల్లి గోపయ్య, జూలకంటి మట్టారెడ్డి, సింగం దేవయ్య, పోలగాని లక్ష్మయ్య, సురభి అబ్బులు నిరంతరం పేల ప్రజల కోసం పోరాటం చేసి అమరులైన ఎంతోమంది ఈ గ్రామంలో పార్టీ కుటుంబాలు కూడా ఎర్ర జెండా పట్టుకొని అలాగనే ఉన్నారు. కానీ జెండా మార్చలేదు. ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించిన ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి తరానికి ఆదర్శం భూమి కొరకు భుక్తి కొరకు ప్రజల విముక్తి కొరకు సామాన్యులు సైతం ఆయుధాలు పట్టుకొని దొరల భూస్వాములు వ్యతిరేకంగా నడిపిన మహాతురా పోరాటం అది. అలాంటి చరిత్రను వక్రీకరిస్తూ హిందూ ముస్లింల పోరాటంలో చిత్రీకరిస్తూ బీజేపీ రాజకీయం చేస్తుంది నేటి పాలకులకు కమ్యూనిస్టులో ప్రజా పోరాటంలో అనిచివేసి ఉద్యమాలను బలహీన పరుస్తున్నారు.



ఇలాంటి పరిస్థితులలో పెన్‌పహాడ్ మండలంలో అనేక ప్రజా పోరాటాలు చేసిన చరిత్ర సీపీఎం పార్టీది ఈ సందర్భంగా గ్రామాల్లో స్వాతంత్ర సమరయులకు సాల్వతో సన్మానించి పూలమాలవేసి సత్కరించిన ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చినపంగి నర్సయ్య, వీరబోయిన రవి, మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, గుర్రం గోపాల్‌రెడ్డి, కొండమీది రాములు, నలబోలు గోపిరెడ్డి, నెమ్మాది పీరయ్య, చిన్నపంగి వెంకన్న, కొండమీది గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలు సాధించాలంటే కష్టపడి చదవాలి

**ఆలేరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**
ఉన్నత లక్ష్యాలు సాధించాలంటే కష్టపడి చదవాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో దీన శరణ్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో కెరీర్ గార్డెన్స్, మెరిట్ అవార్డ్స్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల బహుమతి ప్రధానోత్సవం అందజేసి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుష్పరి శంకరయ్య, మార్కెట్ చైర్మన్ జ్యోతి ప్రవీణ్, ప్రిన్సిపల్ ప్రభాకర్, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్




డాక్టర్ బి లక్ష్మణ్‌నాయక్, రామకృష్ణ, విద్యాలయం కరస్పాండెంట్ చైర్మన్ బండి రాజుల శంకర్, టీఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి పుట్ట మల్లేష్, మల్లేల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**.దేవరకొండ,16,సెప్టెంబర్,ప్రభాతవార్త:**
జాతీయ నాయకుడు నారాయణ మతి భ్రమించి మాట్లాడుతున్నారని, ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రవీంద్రకుమార్ మాట్లాడుతూ జాతీయ నాయకుడికి సుప్రిం కోర్టు అత్యున్నత న్యాయస్థానం పట్ల గౌరవం లేదా అని ప్రశ్నించారు. లిక్కరు కేసులో ఎమ్మెల్సీ కవితను ఇరికించారని, కోర్టు విషయంలో మహిళలకు సడలింపులు ఉన్నాయని, కనిమొళి కూడా గతంలో సుప్రీం కోర్డుకు వెళ్లిందని, ఈ విషయాన్ని కమ్యూనిస్టులు తెలుసుకోవాలన్నారు.మా పార్టీలమీద ,నాయకుల మీద కమ్యూనిస్టులు



చేసిన వ్యాఖ్యలు సరైందికాదని ఎమ్మెల్సీ కవితపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు.ఈ సమావేశంలో ఎంపిపి మాధవరం సునీత జనార్ధన్‌రావు, జెడ్పీటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్ ,కేతావత్ బాలు, వైస్ ఎంపిపి చింతపల్ల సుభాష్, పొన్నబోయిన సైదులు, బొడ్డు గోపాల్‌గౌడ్, ఇలియస్, బొడ్డుపల్లి కృష్ణ, పల్సకటంగౌడ్, రమేష్,మధు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తాం

**తుంగతుర్తి 16 ప్రభాతవార్త**
తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలో పద్మశాలి భవన్‌లో జరిగిన తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన పోరాటం మూలంగానే ప్రజలకు దోపిడి పీడనల నుండి విముక్తి కలిగిందన్నారు. సాయుధ పోరాటానికి ఏలాంటి సంబంధం లేని బిజెపి వాస్తవ చరిత్రను వక్రీకరిస్తుందని విమర్శించారు. బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు సాయుధ పోరాటంతో సంబంధం లేదని విమర్శించారు. పుచ్చలపల్లి సుందరయ్య, రావి నారాయణరెడ్డి, భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి, మల్లు స్వరాజ్యం లాంటి కమ్యూనిస్టుల యోధులు సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారన్నారు. కమ్యూనిస్టులు నిర్వహించిన పోరాట ఫలితంగా పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి ఇచ్చిన ఘనత కమ్యూనిస్టులకే దక్కిందన్నారు. సిపిఎం మండల కార్యదర్శి




బుర్ర శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యాదగిరిరావు, సైదులు, గోపి, జిల్లా కమిటి సభ్యులు శంకర్‌రెడ్డి, సత్యం, తిరుమలగిరి, అర్వపల్లి, మద్దిరాల మండల కార్యదర్శులు ఉప్పలయ్య, శ్రీనివాస్, భాస్కర్, రైతు సంఘం జిల్లా నాయకులు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జా తారకం సేవలు మరువలేనివి

**చిట్యాలరూరల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**
బొజ్జా తారకం సేవలు మరువలేనివని ఎల్బీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బడే అజయ్‌కుమార్ అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లిలో వామపక్ష బహుజన ఫ్రంట్ (ఎల్బీఎఫ్) ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది బొజ్జా తారకం వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తారకం చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. తారకం కులవర్గ నిర్మూలన ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని,ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఆర్థిక,సామాజిక సమానత్వం కోసం ఎల్బీఎఫ్ నిరంతరం పనిచేస్తుందన్నారు.ఈకార్యక్రమంలో ఎల్బీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు సీమ అంజయ్య,రత్నం వెంకటేశం,సీమ రాకేష్,సీమ ఆనంద్,బుస్సు మురళీధర్, బుస్సు సాయికుమార్,యశ్వంత్ పాల్గొన్నారు.







## వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు అనుమతి తీసుకోవాలి

**మోతె, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**



మండలంలోని వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి విధిగా అనుమతి తీసుకోవాలని స్థానిక ఎస్ఐ దేగల వెంకటేశ్వర్లు ఈ సందర్బంగా మండల ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ ఉత్సవాలకు సంబంధించి వినాయక మండపాలకు విద్యుత్ సౌకర్యం కోసం విద్యుత్‌శాఖకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మైక్ పర్మిషన్ కోసం మీసేవ ద్వారా డిడి తీసుకోవాలన్నారు. స్థానిక గ్రామపంచాయితీ నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. ఈ పత్రాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో సబ్మిట్ చేసి పోలీస్‌శాఖ వారి అనుమతి తీసుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమించకుండా అధికారుల ఆదేశాలను పాటించాలన్నారు. పూర్తి వివరాల కోసం పోలీసులు పోర్టల్ వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు. మట్టి గణేష్‌ని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. గణేష్ ఉత్సవాల్లో నిబంధనలను అతిక్రమించిన ఎడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం: జనగాం ఉపేందర్‌రెడ్డి

**ఆలేరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**



ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో జనగాం ఉపేందర్‌రెడ్డి తల్లిదండ్రులు జనగాం సుశీలమ్మ నరసింహారెడ్డి జ్ఞాపకార్థతో ఓజోన్ హాస్పిటల్ హైదరాబాద్ వారి డాక్టర్ ల బృందం సౌజన్యతో ఉచిత మెగా వైద్య శిబిరం ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోటగిరి జయమ్మ, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య, వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అద్యక్షులు జనగాం శ్రీపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పిల్లలమరి శంకరయ్య, శ్రీదర్, బ్లాక్ మండల అద్యక్షులు దీప, మాజీ వైస్ ఎంపీపీ కోరుకోపుల కిష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తికై పోరాడింది కమ్యూనిస్టుల

**ఆలేరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**
భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తికై పోరాడింది కమ్యూనిస్టులే అని సీపీఎం మండల కార్యదర్శి దుప్పటి వెంకటేస్ అన్నారు. శనివారం ఆలేరు మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ఆద్వర్యంలో శ్రీనివాసపురం, పటేల్‌గూడెం, గ్రామాల్లో సాయుధ పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సబ్యులు సూదగాని సత్యరాజయ్య, జూకంటి పౌల్, నల్లమాస తులసయ్య, గణేష్, మండల సీఐటీయు కన్వీనర్లు మోరిగాడి రమేస్, సంగిరాజు, చౌడబోయిన యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్‌ల వితరణ

వలిగొండ, (ప్రభాతవార్త :




మండలంలోని వర్కట్‌పల్లి గ్రామంలోని మండల పరిసత్ ప్రాథమికోన్నత పాఠశాలకు బాణాల వాసుదేవరెడ్డి జ్ఞాపకార్థం అతని కుమారులు ఎన్‌ఆర్‌ఐలు బాణాల శ్రీధర్‌రెడ్డి, బాణాల గిరిధర్‌రెడ్డిలు కలిసి రెండు కంప్యూటర్‌లు, ఒక ప్రింటర్‌ను అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అనీస్‌మహ్మద్ మాట్లాడుతూ .. కంప్యూటర్‌ను వినియోగించి విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఇస్తామని, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీసాల శేఖర్, ఎస్‌ఎంసీ చైర్మన్ మీసాల క్రిష్ణ, ఉపాధ్యాయులు మహేష్, స్వప్న, శ్రీనివాస్, సమీనాబేగం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలి ఎంపీడీవో

ఆత్మకూరు(ఎం), (ప్రభాతవార్త :

అన్ని గ్రామాలలో హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షణ చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్‌లకు ఎంపీడీవో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ .. గ్రామాలలో క్రీడా ప్రాంగణంలను ఆటలు ఆడటానికి అనువుగా చేయించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులను నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీవో పద్మావతి ఏపీవో రమేష్ ఏటీస్ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## 18 ఏళ్ళు నిండిన వారందరూ ఓటరు నమోదు చేసుకోవాలి

మల్యాల, (ప్రభాత వార్త:



మల్యాల మండలం రామన్నపేటలో శనివారం నూతన ఓటరు నమోదు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్‌పి హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరునమోదు చేసుకోవాలని ప్రతిజ్ఞ చేయడంతో పాటుగా వివిధ వేషాధారణలో సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాజగోవింద్ రెడ్డి, సర్పంచ్ గడ్డం జలధ మల్లరెడ్డి, పాఠశాల విద్యా కమిటి చైర్మన్ కోరుట్ల రవీందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి తో పాటు గ్రామయూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ కళ బృందం చే ప్రజలకు అవగాహన కల్పించిన సిఐ కె. జగదీష్

ఓదెల, (ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పొత్కపల్లి గ్రామంలో పోలీస్ కళా బృందంతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ సిఐ కె. జగదీష్ మాట్లాడుతూ.... రామగుండం సిపి రేమా రాజేశ్వరి ఆదేశాల మేరకు పోలీస్ కళబృందం చే ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించామని వారన్నారు. సుల్తానాబాద్ సిఐ కె. జగదీష్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం చేత ఉన్నత విద్య, ఆత్మహత్య, సాంఘీక దూరవారాలు అయినా గంజాయి, వాహన ప్రమాదాలు, సైబర్ క్రైమ్స్, రానున్న గణేష్ పండుగ ఇంకా ఎన్నికల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది, పొత్కపల్లి సర్పంచ్ ఆళ్ళ రాజిరెడ్డి, గ్రామస్తులు, ఇతర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యేకు వినతి

మల్యాల, (ప్రభాత వార్త:



రాష్ట్రవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరుతూ శనివారం మల్యాల, కొడిమ్యాల మండలంకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ కి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం అంగన్‌వాడీ ఉద్యోగులు ఎమ్మెల్యే రవి శంకర్ ని కలిసి తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు రజిత, మండల నాయకులు శోభారాణి, సురేఖ, పుష్పలత పాల్గొన్నారు.

## విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

గంభీరావుపేట, (ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజించాలని ఉపాధ్యాయ, అధ్యాపక బృందం పిలుపునిచ్చారు. వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ క్యాంపస్ ప్రాంగణంలో పాఠశాల, కళాశాల విద్యార్థులకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. దాదాపు వెయ్యి మట్టి వినాయక ప్రతిమలను విద్యార్థులకు అందచేశారు. పాఠశాల ఉపాధ్యాయ, కళాశాల అధ్యాపక బృందంతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్ ప్రాంతీయ వైద్యశాలలో చికిత్స తీసుకుంటున్న ఉప్పతల రాయన్న

మఠంపల్లి సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త)

ఈనెల 14న యాక్సిడెంట్‌తో హుజూర్‌నగర్ ప్రాంతీయ వైద్యశాలలో మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన ఉప్పతల రాయన్న (50యాక్సిడెంట్ కారణంతో వైద్యం నిమిత్తం ఆస్పత్రిలో చేర్పించడం జరిగిందని అతనికి సంబంధించిన బంధువులు ఎవరు ఆస్పత్రికి రాలేదని ఆస ్పత్రి వైతెలిపారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి బాగోలేదని, ఫిట్స్ వస్తున్నా ్నయని, అడ్మిషన్ సమయంలో ఇచ్చిన కాంట్రాక్ట్ నెంబర్‌కు కాల్ చేస్తే ఎవరు స్పందించడం లేదని, పై ఫొటోలోని వ్యక్తికి సంబంధించిన బంధువులు, కానీ సే ్నహితులు గానీ హుజూర్‌నగర్ ప్రాంతీయ వైద్యశాలలో వెంటనేసంప్రదించాలని వైద్యాధికారి తెలిపారు.

## సర్పంచ్‌ను పరామర్శించిన కృష్ణవేణి ఫౌండేషన్ చైర్మన్

నూతనకల్ 15 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని పెద్ద నేమిల గ్రామానికి చెందిన సర్పంచ్ రామస్వామి కాలికి గాయం కావడంతో విషయం తెలుసుకున్న కృష్ణవేణి ఫౌండేషన్ చైర్మన్ కృష్ణవేణి ఇస్మాయిల్ ఇంటికి వెళ్లి పరామర్శించిన అనంతరం అదే గ్రామానికి చెందిన కొంతమంది యువకులు దళిత బంధు ఎంపిక పట్ల ఒకే సామాజిక వర్గం వారికి ఇవ్వడంతో మండల కేంద్రంలోని బుధవారం మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా నిర్వహించిన వారిని పోలీసులు గురువారం అక్రమంగా అరెస్టు చేశారని తెలుసుకొని అరెస్టు పట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. తప్పకుండా అండగా ఉంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, వెంకన్న, రవి, రాంబాబు, సాయిరెడ్డి, సందీప్, కమలాకర్, శ్రీను, మహేష్, చింటు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కోడి బొందమ్మ మృతి బాధాకరం

మోతె, సెప్టెంబర్ 15, (ప్రభాతవార్త:

మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కోడి లింగయ్యయాదవ్ తల్లి మృతి చెందగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన బొల్లం మల్లయ్యయాదవ్. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వర్లు, మండల నాయకులు మిక్కిలినేని సతీస్‌బాబు, సోమేస్‌గౌడ్, సర్పంచులు ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

నూతనకల్ 16 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన మరికంటి లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి గ్రామ సర్పంచ్ చూడి లింగారెడ్డి 50 కేజీల బియ్యం, నాయకులు పన్నాల సైదిరెడ్డి రూ.5000, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తాడూరి సైదులు 25 కేజీల బియ్యం ఆర్థికసాయంగా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరికంటి పరమేష్, వార్డు సభ్యులు సాలమ్మ, వెంకన్న, బిఆర్ఎస్ గ్రామశాఖ ఉపాధ్యక్షులు సైదులు, నాయకులు లింగయ్య, స్వామి, చౌగోని లింగయ్య, శ్రీహరి, భిక్షం, వెంకన్న, చిరంజీవి, వీరస్వామి, సైదులు, శ్రీరాములు, సుధాకర్, మల్లయ్య, నాగయ్య, రాము, జంపి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎంపిపి

నాగారం 16 (ప్రభాతవార్త)

నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు సాయిరెడ్డి మల్లారెడ్డి శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మరణించగా జాజిరెడ్డిగూడెం ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్ శనివారం ఆయన కుటుంబాన్ని సందర్శించి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యారాల రాంరెడ్డి, సర్పంచ్ శోభ లింగమల్లు, ఎల్లయ్య, గీత సురేష్ తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్ లో జరిగే కాంగ్రెస్ విజయభేరిని విజయవంతం చేయండి

వీణవంక, (ప్రభాత వార్త:

నేడు హైదరాబాద్ లోని తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ విజయభేరి సభకు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ హాజరవుతున్నందున మండలంలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో సభను విజయవంతం చేయాలని శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి కోరారు.

# కల్లుగీత కార్మికుల మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త)**

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22వ తేదిన ఇందిరాపార్ ్క వద్దజరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని శనివారం నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సొసైటి అధ్యక్షులు శనగాని శ్రీను, ఎంపిటిసి మండల రాజేష్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 5లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడిజీవిస్తున్నారని తాళ్లు ఎక్కే సమయంలో ప్రమాదం జరిగి వందలాది మంది చనిపోవడం, కాళ్లు చేతులు విరగడం, నడుము పడిపోవడం జరుగుతుంది. రాష్ ్ట్రంలో రెండు రోజులకు ఒకరు చనిపోతున్నారు. వీరి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని, సేఫ్టీ మోకులు ఇవ్వాలని, సభ్యులందరికీ ద్విచ క్రవాహనాలు ఇవ్వాలని, 2023-24 బడ్జెట్‌లోగీత కార్మికులకు కేటాయించిన డబ్బులు వెంటనే విడుదల చేయాలని, మునుగోడు ఉప ఎన్నికలలో కెటిఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని తదితర 18 డిమాండ్లు పరిష్కారం చేయాలన్నారు. ఈనెల 22న హైద్రాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది గీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో కల్లుగీత కార్మిక సంఘం గ్రామఉపాధ్యక్షులు కటికోల సత్యం, గ్రామ సొసైటి సభ్యులు కటికోల సైదులు, లక్ష్మినారాయణ, పెద్ది నాగరాజు, రవి, గోపి, మహేష్, శ్రీను, సాయి, ముక్కంటి, గౌడ్స్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటి కోసం మహిళల రాస్తారోకో



**నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త)**

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని ఎన్‌టిఆర్ కాలనీలో గత 15రోజులుగా తాగు నీరు రావడం లేదని ఆగ్రహించిన మహిళలు శనివారం మిర్యాలగూడ-కోదాడ జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. ఎన్‌టిఆర్ కాలనీలో గతంలో ఉన్న మంచినీటి బోర్లు పని చేయడం లేదని, మంచినీటి ట్యాంక్ ఉన్న పైప్‌లైన్ పగిలి నీరు సరఫరా కావడం లేదని, నూతనంగా వేసిన బోరుకు కనెక్షన్ ఇవ్వకపోవడంతో నీరు రాక కనీస అవసరాలు తీర్చుకోలేకపోతున్నామని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ సమస్య పరిష్కరించుకోవడం లేదని కనీసం వాటర్ ట్యాంక్ ద్వా రా కూడా నీరు సరఫరా చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. 1వ వార్డు కౌన్సిలర్ కొణతం చినవెంకటరెడ్డి సంఘటనా స్థలానికి వచ్చి మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డితో ఫోన్లో మాట్లాడగా తక్షణమే వాటర్ ట్యాంక్ పంపిస్తానని హామీ ఇవ్వడం, ఎస్ఐ పరమేష్ రాస్తారోకో వద్దకు వచ్చి విరమింపజేశారు.

## ఎమ్మార్పీఎస్ 4వరోజు దీక్షలు



**నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త)**

ఈనెల 18 నుండి 22 వరకు జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీ కరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని డిమాండ్ చేస్తూ నేరేడుచర్లలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీలు చేపట్టిన దీక్షలు శనివారం 4వరోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షకు ముఖ్య అతిధిగా నేరేడుచర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు కొణతం చిన వెంకటరెడ్డి దీక్షలో కూర్చున్న వారికి పూలమాల వేసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18వ తేది నుంచి 22వరకు జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముగ్గురు ఎంపిలకు తెలియపరిచి ఎస్సీ వర్గీకరణబిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదం తెలిపేందుకు మా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణ లేని కారణంగా మాదిగలకు, ఉపకులాలకు రిజర్వేషన్లలో దక్కవలసిన న్యాయమైన వాటా రావడం లేదని ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగలకుఉప కులాలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎడవెల్లి చంద్రయ్య, ఇంజమూరి పున్నయ్య, ఊటూకూరి సైదులు, వల్లపుదాసు శ్రీను, సిద్దపంగ నవీన్, సిద్దపంగ రామకృష్ణ, ఇంజమూరి సోములు, మచ ్చ వెంకన్న, పాపులు, తిర్పయ్య, భిక్షం, మట్టయ్యతదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, రణపంగ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్ఫూర్తితో పోరాడుతాం



**చింతలపాలెం సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త)**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుల స్ఫూర్తితో పోరాడుతామని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుల వారోత్స వాలలో భాగంగా అమర వీరులస్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నాడు భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎటువంటి పాత్ర లేని బిజెపివాళ్లు తెలంగాణ పోరాటాన్ని వక్రీకరిస్తున్నారని, ఆనాడు జరిగింది హిందు, ముస్లిం పోరాటం కాదని, భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన పోరాటమనిగుర్తుంచుకోవాలన్నారు. నాటి నుండి నేటి వరకు ఎర్రజెండా నీడలో పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తున్నామని, నాడు సాయుధ పోరాటంలో10లక్షల ఎకరాల భూమిని పంచి, 4వేల మంది బలిదానం, 3వేల గ్రామాలలో గ్రామస్వరాజ్యం స్థాపించిన చరిత్ర కమ్యూ ్యనిస్టులదన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర పాలకులు పెరుగుతున్న ధరలను అదుపు చేయలేక నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయలేదన్నారు. దేశంలో కొంతమంది కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతున్నారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిని గద్దె దించాలన్నారు. అంతకు ముందు గ్రామంలో భారీ బైక్ ర్యాలీ అమరవీరుల స్థూపంవద్ద జెండా ఆవిష్కరించారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు, జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి, వట్టెపు సైదు లు, దుగ్గి బ్రహ ్మం, పాండునాయక్, చింతలపాలెం మండల కార్యదర్శి కందుల సుందర మౌళీశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి, హుజూర్‌నగర్ మండల కార్యదర్శిపి.హుస్సేన్, శీలం శ్రీను, రాంరెడ్డి, మురళి, వీరమల్లు, వెంకటరెడ్డి, షేక్ మస్తాన్, గ్రామశాఖ కార్యదర్శి పుల్లయ్య, వీరబాబు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ చివరి సమావేశాల్లోనైనా ఎస్సీవర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

**చింతలపాలెం సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త)**

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు కట్టుబడి ఉన్నామంటూ ఉద్యమం ప్రారంభమైన నాటి నుండి చెపుతున్న బిజెపి.. ఈ పార్లమెంట్ చివరి సమావేశాలల్లోనైనా ఎస్సీ వర్గీకరణ బిలు ్లు ప్రవేశపెట్టాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఇంఛార్జ్ కొండపల్లి ఆంజనేయులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల18 నుండి 22 వరకు జరుగు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలలో ఎబిసిడి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం వర్గీకరణ చేయని పక్షంలో బిజెపి పార్టీ నాయకులను మాదిగ పల్లెల్లో తిరగనీయమని హెచ్చరి ంచారు. ఇప్పటికైనా బిజెపి ప్ర భుత్వం ఎ బి సి డి వర్గీకరణ పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని, దేశంలో, రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ కూడా ఏ బి సి డి వర్గీకరణపై తమ ఎంపిలు పార్లమెంట్‌లో వాయిస్ వినిపించాలని, తెలంగాణ ప్రభుత్వం వర్గీకరణ బిల్లుపై అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపించాలని ఆయన డిమాండ్ చేశారు. చింతలపాలెం అమీర్‌సాబ్, హుజూర్‌నగర్ నియోజకవర్గ మహాజన సోషలిస్ట్ పార్టీ ఇంఛార్జ్ ప్రసాద్ రమేష్ బాలచం ద్రు, నాయకులు నాగేశ్వరరావు, యేసు, కొమ్ము రామయ ్య, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్




## శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన వైభవంగా విష్ణు సహస్రనామ పారాయణములు

**మేళ్ళచెరువు సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త)**

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా శ్రీవిష్ణుసహ స్రనామ పారాయణములు,పంచామృత అభిషేకములు, కుంకుమార్చనలు,హారతులు, పల్లకీసేవలు, భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తండాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

**మేళ్ళచెరువు సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త)**



మండలంలోని ఎర్రగట్టుతండాలో శనివారం వివిధ అభివృద్ధి కార్య క్రమాలను ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు ప్రార ంభిం చారు. ఈ సందర్భంగా ఎంపిప ి మాట్లాడుతూ తండాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తు న్నా మన్నారు. ఈ కార్య క్రమాలలో ఎంపిడివో మహ్మద్ ఇసాక్ హుస్సేన్, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మగో విందరెడ్డి, సర్పంచ్ భూక్య పద్మ, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి,వీరారెడ్డి, బండారుపల్లి రామకృష్ణ, సోమిరెడ్డి వెంకటరెడ్డి, మారిశెట్టి శివరాణి అచ్యుతరావు, బొమ్మకంటి కొండలరావు, పొనగండ్ల పుష్ప కృష్ణారెడ్డితోపాటు గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులు, గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికం

**నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త)**



విజినరీ లీడర్‌గా పేరుగాంచిన జాతీయస్థాయిలో ప్రజాదరణ పొందిన మాజీ సిఎం చంద్రబాబు అరెస్ట్అప్రజాస్వామికమని క్రాంతినికేతన్ సంస్థ చైర్మన్,మాజీ సర్పంచ్ సుంకర క్రాంతికుమార్ అన్నారు. ఆయన శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తాజామాజీ ఆం ధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును సరైన ప్రజాస్వామిక పద్ధతిల్లో కాకుండాకక్షపూరితంగా అరెస్ట్ చేయడాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉన్న చంద్రబాబు అభిమానులు కుల, మతాలకతీతంగా, ప్రాంతాలకతీతంగా నిరసనలు, మద్దతు తెలుపుతున్న ఆయన పరిపాలన దక్షుడు అని చెప్పడానికి నిదర్శనమన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా చట్టం దృష్టిలో సమానులే కానీ దూరదృష్టి, ఎపాలన దక్షతతో లక్షలాది కుటుంబాలలో వెలుగులు నింపారని 74 ఏళ్ల వయసులో సరైన ఆధారాలు ఆరోపణలు లేకుండానే జైలుకు వెళ్లేలా చేయడం సరైందికాదని వెంటనే చం ద్రబాబును విడుదల చేయాలని కోరారు.

## పోలింగ్‌పై విద్యార్థులకు అవగాహన

**మఠంపల్లి సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త)**



మండలకేం ద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి పానుగోతు శత్రునాయక్ మాట్లా డుతూ విద్యార్థులకు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఎన్నికల ప్రాముఖ్యత, ఎన్నికల విధానం, బ్యాలెట్ పత్రాలతో ఓటు వేసే విధానం విద్యార్థులకు తెలియజేయడం ద్వారా భవిష్యత్‌లో బాధ్యతలు గల పౌరులుగా ఓటు వేసేందుకు ముందు కు వస్తారని ఆయన అన్నారు. అనంతరం పాఠశాల సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు పిల్లుట్ల వీరస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వ హించి ఓటు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, ఎం.నర్సింహారావు, వి.కమలారాణి, ఇ.నాగమణి, జె.విజయలక్ష్మి, ఎం.సీతారాంరెడ్డి, ఎన్.శంకర్, ఓఎస్.బ్రహ్మం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దళితబంధు పథకాన్ని పార్టీలకతీతంగా అర్హులను గుర్తించి గ్రామ సభ ద్వారా ఎంపిక

తుంగతుర్తి 16 ప్రభాతవార్త

దళిత బంధు పథకాన్ని పార్టీలకతీతంగా అర్హులను గ్రామ సభ ద్వారా ఎంపిక చేయాలని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కొండగడుపుల నవీన్, మండల అధ్యక్షులు కొమ్ము జయరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు దళిత బంధు పథకంలో అర్హులైన వారందరికి దళిత బంధు పథకం వర్తింపజేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపిడిఓ భీమ్‌సింగ్ నాయక్‌కు అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగపరుస్తూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని ఆరోపించారు. గతంలో తిరుమలగిరి మండలంలో దళిత బంధు పైలట్ ప్రాజెక్టులో కొన్ని వేల కోట్ల స్కాం జరిగిందన్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక ఛానల్‌లో చెప్పారని గుర్తు చేశారు. దళిత బంధు



బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇవ్వడాన్ని వ్యతిరేకించారు. ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి అర్హులను ఎంపిక చేయాలని బహుజన సమాజ్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ తుంగతుర్తి మండల ప్రధాన కార్యదర్శి ఇడుమల శివకుమార్, బిఎస్పీ మండల కార్యదర్శి ఆదిత్య, లింగయ్య, నాగరాజు, రేణుక, మనమ్మ, నిర్మల, గోపాల్, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ప్రభుత్వమే నిర్వహించాలి

తుంగతుర్తి 16 ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను తెలంగాణ ప్రభుత్వమే నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు సాయుధ పోరాట ఉత్సవాలలో భాగంగా దాయం రాజిరెడ్డి విగ్రహానికి సిపిఐ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లంల యాదగిరితో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన వీరోచిత పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటమని ఈ పోరాటంలో 4500 మంది ప్రాణ త్యాగాలు చేశారని పది లక్షల ఎకరాల భూమిని పంచి గ్రామ స్వరాజ్యాలు స్థాపించిన ఘనత కమ్యూనిస్టులకే దక్కిందని అన్నారు. నేటి తరాల వారికి అర్థమయ్యేలా పాఠ్యాంశాలలో సాయుధ పోరాట చరిత్రను చేర్చి అందించాలని వారి ఆశయ సాధన కోసం ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఆనాటి సాయుధ పోరాటంలో భాగంగా ఈ తుంగతుర్తి ప్రాంతం నుండి అనేక మంది కమ్యూనిస్టు యోధులైన దాయం రాజిరెడ్డితో



పాటు ధర్మభిక్షం, గుంటకండ్ల పిచ్చిరెడ్డి, మూల అనంతరెడ్డి, తొట్ల మల్సూరు, ఇంకా అనేక మంది కమ్యూనిస్టు యోధుల వీరోచిత పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆనాడు భారతదేశంలో విలీనం అయిందన్నారు. ఇందులో భాగంగా ఈ పోరాట వారోత్సవాలలో భాగంగా నేడు 17న హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే ముగింపు సభను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు మల్లేశ్వరి, జిల్లా రైతు సంఘం గౌరవాధ్యక్షులు మూరగుండ్ల లక్ష్మయ్య, తుంగతుర్తి మండల కన్వీనర్ పున్నయ్య, ప్రభాకర్, రాజారాం, లింగయ్య, రామస్వామి, కుటుంబ సభ్యులు దాయం సుజాత, రూప్సీ రాజిరెడ్డి, ఏఐవైఎఫ్ నాయకులు ఫయాజ్, గ్రామస్తులుపాల్గొన్నారు.

# పేదలందరికి గృహలక్ష్మి, బిసి బంధు, దళితబంధు, డబల్ బెడ్‌రూంలను అందించాలి

తుంగతుర్తి 16 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన పేదలందరికి గృహలక్ష్మి, బిసి బంధు, దళిత బంధు, డబల్ బెడ్ రూం పథకాలను అందించాలని సూర్యాపేట జిల్లా న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలో గృహలక్ష్మి పథకానికి 48752 మంది అర్హత సాధించినట్లు అధికారులు చెబుతున్నారు. కానీ నియోజకవర్గానికి 3000 ఇండ్లు ఇస్తే 12000 వేలు వస్తాయి. కానీ మిగతా 36752 మంది పరిస్థితి ఏమిటని అన్నారు. ఇవి కూడా అర్హులకు కాకుండా ఆర్థికంగా ఉన్న వారికి అధికార పార్టీ కార్యకర్తలకు



ఇస్తున్నారని ఆరోపించారు. పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను అనర్హులకు ఇవ్వడం వలన పేదలు, పేదలుగా మిగిలిపోతున్నారు. అలాగే గ్రామాలలో ఘర్షణలు జరిగే ప్రమాదం ఉంటుంది. సంక్షేమ పథకానికి కేటాయించిన నిధులు ప్రజలు చెల్లించిన పన్నులే కాబట్టి గృహలక్ష్మి, బిసి బంధు, దళిత బంధు పథకాలను అర్హులైన ప్రజలందరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పథకాలను అమలు చేసే దానిలో రాజకీయ నాయకుల జోక్యం లేకుండా అధికారులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ

# సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు ఇవ్వాలి

నూతనకల్ 16 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ నాయకులకే కాకుండా అర్హులైన నిరుపేదలందరికి అందజేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో పాల్గొని డిటి శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దళిత బంధు, బిసి బంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూం పథకాలను బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇవ్వడం సరికాదని అర్హులైన పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీలో ఆర్థికంగా స్థిరపడిన వారికే సంక్షేమ పథకాలు ఇస్తున్నారు, నిజమైన లబ్దిదారులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలపై




దళితులు, బిసిలు, మైనార్టీలు, పేదలు అందరిని కలుపుకొని ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సంజీవరెడ్డి, శ్రీను, శ్రీనివాసరెడ్డి, సైదులు, కృష్ణారెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బే షరతుగా చంద్రబాబును విడుదల చేయాలి

చౌటుప్పల్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

రాజకీయంగా ఎదుర్కోలేకనే ఏపి సిఎం జగన్ రాజకీయంగా మచ్చలేని టిడిపి అధినేత మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడిని అరెస్టు చేయించారని ఆరోపిస్తూ టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసి బస్టాండ్ ముందు సిఎం జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పట్టణంలో నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఎండి.హన్నుబాయి, బడుగు లక్ష్మయ్యలు మాట్లడుతూ ఎటువంటి ఆధారాలు లేకుండానే చంద్రబాబు నాయుడిని అరెస్టు చేయడం దారుణమన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ అసెంబ్లీ ఆమోదంతో ఏర్పాటు చేసిందని, దానికి చంద్రబాబుకు ఎలాంటి ప్రమేయం లేదన్నారు. బే షరతుగా బాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిలివేరు నర్సింహా, నల్ల పర్వతాలు, అశోక్, బొమ్మిరెడ్డి మలారెడ్డి, వహీద్, జంగయ్య, మారయ్య, కోటేశ్వర్, శ్రీను, జంగారెడ్డి, అయిలయ్య, ప్రభాకర్, సత్తయ్య, కిష్టయ్య, రాందాసు, వీరయ్య, వెంకటేశం, రాజు, రంగయ్య, అశోక్, రంగయ్య, పాండు, భిక్షపతి, వెంకటయ్య తదితరులున్నారు.






# మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

అడ్డగూడూరు 16 ప్రభాతవార్త




గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసి ఉత్సవాలు జరుపుకునే నిర్వాహకులు ముందస్తుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని పోలీసు అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# జన ఆరోగ్య సమితి సమావేశం

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో పల్లె దావకాన కమ్యూనిటీ హెల్త్ అధికారి డాక్టర్ తులసి ఆధ్వర్యంలో జన ఆరోగ్య సమితి సమావేశాన్ని స్థానిక సర్పంచ్ షేక్ షరీఫుద్దీన్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తులసి, సర్పంచ్ మాట్లాడారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అఖిల్, ఆశా కార్యకర్తలు నాగమ్మ, నాగలక్ష్మీ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి

నాగారం 16 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్




బ్రహ్మయ్య అన్నారు. శనివారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా మీసేవా వద్ద ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కుపై నమోదు చేసుకోవాలని సూచించారు. గతంలో ఓటు హక్కు కలిగి ఉన్నవారు ఓటర్ లిస్టులో తమ పేరు ఉందా లేదా అని నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. అనివార్య కారణాల వల్ల ఓటర్ లిస్టు నుండి పేరు తొలగించబడితే తిరిగి ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ షాహినా బేగం, ఎంపి ఎస్ఓ రమేష్, శోభ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయభేరిని జయప్రదం చేయాలి

నాగారం 16 ప్రభాతవార్త

ఈ నెల 17న తుక్కుగూడలో రాజీవ్ గాంధీ ప్రాంగణంలో జరిగే కాంగ్రెస్ విజయ భేరి సభను విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యలమకంటి సోమన్న అన్నారు. శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత సోనియాగాంధీకే దక్కుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయభేరి మోగించి రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సభకు మండల పరిధి నుండి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో వెళ్లి విజయవంతం చేయాలని కోరారు.



# నాంపల్లిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

### ..కొనసాగుతున్న దీక్షలు

*నాంపల్లి,16,సెప్టెంబర్,ప్రభాతవార్త:*

పూర్వ తాలుకా కేంద్రం,ప్రస్తుతం మండల కేంద్రంలో కొనసాగుతున్న నాంపల్లిని మర్రి గూడెం,చింతపల్లి, గుర్రంపూడ్ మండలాలతో కలిపి నాంపల్లిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని పలువురు నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ డివిజన్ సాధనకోసం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కొనసాగుతున్న నిరాహార దీక్షలలో భాగంగా శనివారం నాలుగవరోజు దీక్షలకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ విజయ కృష్ణారెడ్డి, పాలకవర్గ సభ్యులు,వార్డు సభ్యులు సంఘీభావం తెలిపారు. ఉధ్యమాన్ని మరింత ముందుకు నడిపించాలని,తమ సంపూర్ణ మద్దతు,సహకారం ఉంటుం దన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాంపల్లిని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని లేనిఎడల దేవరకొండ రెవెన్యూ



డివిజన్‌లో కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. నాంపల్లికి చరిత్రలో మంచి పేరుందని, చండూరు రెవెన్యూ డివిజన్‌కు నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధన సమితి వ్యతిరేకం కాదని అన్నారు. పూర్వ తాలూకా కేంద్రమైన చండూరులో సంస్థాన్ నారాయణ పురం మండలాన్ని కలుపుకోవచ్చని ,కానీ ఎలాంటి సంబందంలేని పూర్వతాలుకా కేంద్రమైన నాంపల్లిని చండూరులో కలపాలను కోవడం తగదని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పూల వెంకటయ్య, జాతీయ అంబేద్కర్ యువకేంద్రం అధ్యక్షులు గాలెంక గురుపాదం, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు గాదెపాక వేలాద్రి, సిపిఐఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, సిపిఐ మండల కార్యదర్శి సూదిన బోయిన రమేష్ యాదవ్, అంబేద్కర్ యువ కేంద్రం మునుగోడు నియోజక వర్గం అధ్యక్షుడు పన్నాల మల్లయ్య యాదవ్, వార్డు సభ్యులు పెద్దిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, వంగ కొండయ్య యాదవ్, జి.సత్తయ్య యాదవ్,సింగిల్ విండో డైరెక్టర్ బెల్లి సత్తయ్యయాదవ్,గాదపాక మారయ్య,టిడిపి పార్టీ మండల అధ్యక్షురాలు మోగుదాల పార్వతమ్మ, ప్రధాన కార్యదర్శి మంగి మహేష్,సిపిఐ సహాయ కార్యదర్శి ఊరుపక్క వెంకటయ్య, గంటల వెంకటయ్య, పెరుమాండ్ల రాంబాబు,ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుష్పాక నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### .... ఎమ్మెల్యే కూసుకుంట్ల

*నాంపల్లి,16,సెప్టెంబర్,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని, సిఎం కెసిఆర్ గ్రామాల అభివృద్ధికోసం అత్యధికంగా నిధులు కేటాయిస్తున్నారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలలోని దేవత్‌పల్లి, ముష్టిపల్లి, నాంపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. దేవత్ పల్లిలో రూ.4.30కోట్ల రూపాయలతో 7 కిలోమీటర్లమేర సాగర్ హైవేనుండి దేవత్ పల్లి మీదుగా శర్భాపురం వరకు బిటి రోడ్డు నిర్మాణానికి,ముష్టిపల్లిలో 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అదేవిదంగా నాంపల్లి మండల కేంద్రంలో పంచాయతీరాజ్ సబ్ డివిజన్



కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం నాంపల్లి మండలానికి చెందిన 35మంది లబ్దిదారులకు 8.40లక్షల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి రైతుబంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు నరసింహారావు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ కరస్పాండెంట్‌గా అవార్డు అందుకున్న కోడి వెంకన్న

*చండూరు,16,సెప్టెంబర్,ప్రభాతవార్త:*




చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో గల సన్‌షైన్ పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న బెస్ట్ స్కూల్ కరస్పాండెంట్‌గా అవార్డు అందుకున్నారు. శనివారం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.

## మండల ఫోటోగ్రఫీ వీడియో గ్రాఫర్ల అధ్యక్షుడు నగేష్ బాబు

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** మండల కేంద్రంలో శనివారం జరిగిన ఎన్నికలలో ఫోటో గ్రఫీ వీడియో అధ్యక్షుడు ఎనగందుల వెంకటేష్ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎండి రహీం,కోశాధికారి పెండెం శ్రీనివాసులను ఎన్నుకున్నట్లు ఫోటో గ్రఫీ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ సభ్యులు తెలిపారు. వీరు ఎన్నికను ఫోటో గ్రఫీ వీడియో గ్రాఫర్ల జిల్లా అధ్యక్షులు రెడ్డి భాస్కర్,శ్రీనివాస్ల ఆధ్వర్యంలో జరిగినట్లు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులకు మండల సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా రమణారావు జన్మదిన వేడుకలు

*చింతపల్లి,16,సెప్టెంబర్,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం తీదేడు గ్రామ ఉప సర్పంచ్ , బిజెపి జిల్లా నాయకులు ధరణిపతి రమణారావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఆయన జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని వృద్ధాశ్రమంలో, ప్రభుత్వ ఆసుపత్రిలో స్వీట్లు ,పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కుకుడపు రామకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, గొడుగు శ్రీను, వెన్నం శేఖర్, సైదులు, కిరణ్ పాల్గొన్నారు. అదేవిదంగా తీదేడు గ్రామంలో ధరణిపతి రమణారావు జన్మదిన వేడుకలు ఆయన వ్యవసాయ క్షేత్రంలో చింతకుట్ల రాకేష్, కేశగోని రాంబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమణారావు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మెరుపోజు లక్ష్మీపతి, అడ్వకేట్ బొడ్డు ఆంజనేయులు, రెడ్డి పరమేష్, గంటెల శేఖర్, బూతం శ్రీనివాస్, సందే శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) -స్వచ్ఛతా హే సేవ

**జూలపల్లి,ప్రభాతవార్త :** స్వచ్ భారత్ మిషన్ 15 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు వార్షిక స్వచ్ఛతా హి సేవ పక్షం రోజులు నిర్వహించుట గురించి, శనివారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాల్‌రావు ఆధ్వర్యంలో అవగాహణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిఓ కిరణ్,మండల వైద్య అధికారి సంపత్‌రెడ్డి,ఐకెపి ఏపిఎం పొగుల సుధాకర్,ఐసిడిఎస్ సూపర్ వైజర్ తోట లక్ష్మీ,బాలరాజ్‌పల్లి సర్పంచ్ కుంటూరి రాజయ్య,కాచాపూర్ సర్పంచ్ బంటు ఎల్లయ్య, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవహారం,ర్యాలీ తీయటం జరిగింది.



# మునుగోడు వార్త

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### ..ఎన్ఎస్‌యుఐ

*చండూరు,16,సెప్టెంబర్,ప్రభాతవార్త:*



జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎన్‌యుఎస్ఐ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థులకు మద్యాహ్న భోజనం సరిగా అందడంలేదని, భోజనంలో పురుగులు వస్తున్నాయని చండూరు జెడ్‌పిహెచ్ఎస్ విద్యార్థులు ఎన్ఎస్‌యుఐ నాయకులకు తెలపడంతో వారు శనివారం పాఠశాలను సందర్శించి ఉపాద్యాయులను సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. సమయానికి నాణ్యమైన సరుకులు ప్రభుత్వం అందించడంలేదని,తాము సొంత నిధులతో చేయిస్తున్నామని పాఠశాల సిబ్బంది తెలిపారన్నారు. విద్యార్థులకు సరైన మద్యాహ్న భోజనం అందించకపోతే ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని చండూరు పట్టణ అధ్యక్షులు ఎండి సమీర్ హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో చండూరు పట్టణ ఎన్ఎస్‌యుఐ నాయకులు ఇలియాస్, విష్ణు, మహేష్, శేఖర్, రాజు, ఈశ్వర్, చందు, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## ఘనంగా కాటమమయ్య బోనాలు

*చండూరు,16,సెప్టెంబర్,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపల్ కేంద్రంలో కాటమయ్య బోనాలు చండూరు గౌడ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని ప్రధాన వీధులగుండా ఊరేగింపుగా వెళ్లి కాటమయ్యకు నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు భీమనపల్లి శేఖర్‌గౌడ్, గౌరావాధ్యక్షులు వడ్డేపల్లి గోపాల్ గౌడ్, మొగుదాల దశరథగౌడ్, పందుల సత్యం గౌడ్, పందుల వెంకటేశంగౌడ్, అనంతుల మల్లేష్‌గౌడ్, బొమ్మగాని కృష్ణయ్యగౌడ్, మాధగోని ఆంజనేయులు గౌడ్, మాధగోని ప్రతాప్‌గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత దినోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకట్రావు

ప్రభాతవార్త సూర్యాపేట : జిల్లా కేంద్రంలో జాతీయ సమైక్యత దినోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి గావించారు. శనివారం ఏర్పాట్లను కలెక్టర్ ఎస్.వెంకట్రావు పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. నేడు ఉదయం 9 గంటలకు జాతీయ జెండాను రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గుంట కండ్ల జగదీష్‌రెడ్డి ఆవిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లన్ని పూర్తి గావించామ న్నారు. అధికారులు, ప్రజలు, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజా దర్బార్‌కు విశేష స్పందన: ప్రభుత్వ విప్



**ఆలేరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. ప్రజా దర్బార్‌కు విశేష స్పందన ఉందని ఆమె కొనియాడారు. శనివారం ఆలేరు పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో పాల్గొని పలువురు నుంచి ధరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మొత్తం 20 దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, ఆర్‌టీఏ మెంబర్ పంతం కృష్ణ, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, ఎండీ ఫయాజ్, ఎస్‌కే మహమ్మద్, అందె భరత్, ప్రశాంత్, బింగి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల తుది జాబితా పారదర్శకంగా ఉండాలి

**ఫాం-7, 8కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి**

**పరిశీలకురాలు నిర్మల**



మాట్లాడుతున్న పరిశీలకురాలు నిర్మల

ప్రభాతవార్త సూర్యాపేట : ఓటర్ల జాబితాల్లో ఎలాంటి పొరపాట్లు ఆస్కారం లేకుండా పారదర్శకంగా జాబితాలు రూపొందించాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు, ప్రభుత్వ కార్యదర్శి పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ కె.నిర్మల అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో రాజకీయ పక్షాల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో ని నియోజకవర్గాల వారీగా సమీక్షా చేశారు. ఫాం-7, 8కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముందుగా అందించిన ఓటర్ల జాబితాలో రాజకీయ పక్షాల ప్రతినిధులు, ఫాం-7 పై పలు అభ్యంతరాలు ఉన్నాయని ఈఆర్‌ఒకు అందచేశావ ని పరిశీలన చేసి తొలగించాలని కోరగా వెంటనే చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులను ఎన్నికల నిబంధనల మేరకు సమావేశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. బిఎల్‌ఒలు, సూపర్‌వైజర్లు ఓటరు నమోదు మార్పులు, చేర్పులకు సంబంధించి అను సరిస్తున్న పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల నమోదుపై గ్రామాల్లో చేస్తున్న ప్రచారం ఇంటింటి సర్వే తదితర అంశాలను అడిగి తెలుసుకు న్నారు. మృతి చెందిన ఓటర్ల పేర్లను జాబితాల నుంచి తొలగించే ముందు కుటుంబ సభ్యుల ద్వారా నిర్ధారణ చేసుకో వాలని పేర్కొన్నారు. ఇతర ప్రాంతాలంకు వలస వెళ్లిన వారి గురించి సంబందిత పోలింగ్ కేంద్రాల అధికారులకు తెలియచేయాలన్నారు. ప్రత్యేక శిబిరాలు ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేసి క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేయాలన్నారు. పకడ్బందీగా ఓటర్ల జాబితా రూపకల్పన జరిగేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా సహకారం అందించాలని కోరారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఎక్కడైన పొరపాట్లు ను గుర్తిస్తే ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నియోజకవర్గ స్థాయిలో తెలియచేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలని ఈ నెల 19 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కలెక్టర్ ఎస్.వెంకట్రావు మాట్లాడుతూ జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో 33 కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. జిల్లాలో ఆధార్ నమోదు 90 పూర్తయిందన్నారు. జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో 9,34, 406 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ ప్రియాంక, ఎ.వెంకటరెడ్డి, ఆర్డీఓలు వీరబ్రహ్మచారి, జగదీశ్వర్‌రెడ్డి,, సూర్యనారాయణ, రాజకీయ పార్టీల నాయకులు సత్యనారాయణ, రాజేశ్వర్ రావు, అబిద్ పాల్గొన్నారు.

## యానాల రాధాకృష్ణారెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శనీయం

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి**



నల్లగొండటౌన్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త : యానాల రాధాకృష్ణారెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలో డాన్ బోస్కో అకాడమీ వెనుక గల యానాల కర్ణాకర్‌రెడ్డి నివాసంలో రాధాకృష్ణారెడ్డి పెద్దకర్మను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడుతూ ఆర్టీసి కార్మికునిగా జీవితం ప్రారంభించి కార్మిక నాయకునిగా ఎదిగారని కొనియాడారు. ఆయన జీవితం అంతా కార్మికుల సంక్షేమం కోసం పని చేశారన్నారు. అంతకు ముందు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలి చైర్మన్ రాజేందర్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి కుమారులు యానాల ప్రభాకర్‌రెడ్డి, యానాల కరుణాకర్‌రెడ్డి, ట్రస్ట్ మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి రఘుపతి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, గంట్ల అనంతరెడ్డి, తిరుమలరెడ్డి పాల్గొన్నారు.

## భూతగాదాలతో వ్యక్తిపై దాడి

**తీవ్రంగా గాయపడిన సంజీవ**



**నాంపల్లి,16,సెప్టెంబర్,ప్రభాతవార్త :** భూతగాదాలతో జరిగిన హత్యాయత్నంలో వ్యక్తి గాయపడిన సంఘటన శనివారం నాంపల్లి మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిట్టెపహడ్ గ్రామానికి చెందిన మాజి సర్పంచ్ భర్త బుషిపాక సంజీవ గతంలో గ్రామంలో 13గుంటల భూమని అదే గ్రామానికి చెందిన నాయిని నర్సింహారెడ్డి వద్ద కొనుగోలు చేశాడు. ఆ భూమి సర్వే నెంబర్ వేరే చోట చూపించడంతో గ్రామంలో ముమ్మిడి రుక్మారెడ్డి ఇంటపక్కన కొనుగోలు చేసిన వ్యక్తి కడీలు పాతడానికి శనివారం కూలీలతో వెళ్లగా, నీవు కొన్న భూమి ఇక్కడ లేదని ముమ్మిడి రుక్మారెడ్డి సంజీవతో వాదనకు దిగడంతో ,అదే సమయంలో రుక్మారెడ్డి పెద్ద కుమారుదు ముమ్మడి రవీందర్‌రెడ్డి గొడ్డలితో సంజీవపై దాడి చేయగా, దాడిలో సంజీవకు తీవ్రంగా గాయాలు అయ్యాయి. గాయపడిన సంజీవను చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌కు తరలించినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని సిఐ నవీన్ కుమార్ తెలిపారు.

## మాల్ ప్రాక్టిస్ కేసులో టెట్ అభ్యర్థిని అరెస్ట్

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :** ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)లో మాల్ ప్రాక్టిస్‌కి పాల్పడిన అభ్యర్థిని, అందుకు సహకరించిన ఇన్విజిలేటర్‌పై శనివారం మిర్యాలగూడ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. టూటౌన్ సిఐ నర్సింహారావు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని కృష్ణవేణిటాలెంట్‌స్కూల్‌లో శుక్రవారం టెట్ పరీక్ష జరిగింది. పరీక్ష కేంద్రంలోని 6 నెంబర్ గదిలో తనిమ్ఖనం అనే అభ్యర్థి ఫస్ట్ పేపర్ రాస్తుంది. కాగా అదే కేంద్రంలో 10వ నెంబర్ గదిలో ఇన్విజిలేటర్‌గా తిప్పర్తి మండలానికి చెందిన పంచాయతీ కార్యదర్శి ఎండి వారిస్‌ముజానీ విధులు నిర్వహిస్తున్నారు. పరీక్ష చివరి 20 నిమిషాలు ఉన్న సమయంలో ముజాని వచ్చి తనిమ్‌కి చిట్టీలను అందించారు. గమనించిన ఇతర టెట్ అభ్యర్థులు అభ్యంతరం వ్యక్తం చేసి ఇన్విజిలేటర్ ప్రసాద్‌తో పాటు పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్ ఎండి మొహిన్, ఎంఇఒ బాలాజీనాయక్‌లకు తెలిపారు. వారిద్దరిపై టూటౌన్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా పరీక్ష అధికారుల ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసి నిందితులిద్దరిని కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు సిఐ పేర్కొన్నారు.

## రఘువీర్‌రెడ్డి అధ్వర్యంలో 25వేల మట్టి విగ్రహాల పంపిణీ



**మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి అధ్వర్యంలో మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 25వేల మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు డిసిసి ప్రెసిడెంట్ కేతావత్ శంకర్‌నాయక్ తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని పలు వార్డుల్లో ఉచితంగా విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ కోసం మట్టి విగ్రహాలనే వాడాలన్నారు. మండలపాలు ఏర్పాటు చేసే ప్రతి యాజమాని మట్టి విగ్రహాల ఏర్పాటు కోసం ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి నర్సి రెడ్డి, పొదిల వెంకన్నయాదవ్, తలకొప్పుల సైదులుమాదిగ, సలీం, అరీఫ్, బాలునాయక్, సర్పంచ్ భాషానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

**-కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి**



**భువనగిరి, ప్రభాతవార్త :** మట్టి వినాయకులను పూజిద్దామని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం అవుదామని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన జిల్లా కలెక్టర్ మట్టి గణపతి విగ్రహాలను పలువురికి అందజేశారు. వినాయక చవితి పండుగలో మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దామని, పర్యావరణ పరిరక్షణలో అందరం పాలుపంచుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఏ.ఈ. సాజీనా, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.